రోడ్డు భద్రతకు చర్యలు చేపట్టాలి

2లో.. హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 23, అక్టోబర్ 2024 16 పేజీలు

కలెక్టర్ సంతకం ఫోర్జరీ

2లో..

ములుగు జిల్లాలో కలకలం రేపుతున్న పోడు భూముల నకిలీ పట్టా పాసుపుస్తకాల దందా..

కలెక్టర్, డీఎఫ్ఓ, ఐటీడీఏ పీవో సంతకాలు సైతం ఫోర్జరీ...

తెర వెనక సూత్రధారులుగా ఓ రాజకీయ పార్టీ నేత హస్తమున్నట్టు షికార్లు చేస్తున్న పుకార్లు...

కమిషన్ ఏజెంట్లుగా పలు బ్యాంకులలో ఓ బడా లీడర్ పిల్ల గుమస్తాల దందా నిజమేనా...?

ములుగు జిల్లా క్రైమ్ ప్రభాత వార్త:

ములుగు జిల్లాలో పోడు భూములకు సంబంధించి నకిలీ పట్టా పాస్ పుస్తకాల దందా రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపింది. కొందరు అక్రమార్కులు వక్రమార్గాన డబ్బు సంపాదించవచ్చని ఆశతో ఈ అక్రమ దందాకు తెరలేపారని తెలుస్తోంది. కొందరు అటవీశాఖ అధికారులు, బ్యాంకులలో ఉండే బ్రోకర్లు ఈ తతంగం వెనుక సూత్రధారులుగా ఉన్నారని ఆరోపణలు వినబడుతున్నాయి.టెక్నాలజీని అందుపుచ్చుకొని అభివృద్ధిలో కొత్త పుంతలు తొక్కుతున్న ఈ కంప్యూటర్ యుగంలో ఆ టెక్నాలజీని దుర్వినియోగపరుస్తూ సమాజానికే సవాలు విసురుతున్న అక్రమార్కుల దందా బట్టబయలైంది.

శిశుగృహను సందర్శించిన కలెక్టర్

ప్రభాతవార్త-సుబేదారి: మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ అనుబంధ సంస్థ ప్రత్యేక దత్తత విభాగం శిశు గృహను మంగళవారం జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య సందర్శించారు. ఈ సందర్భంగా వసతులను పరిశీలించారు.అనంతరం జిల్లా సంక్షేమ అధికారి,బాలల సంక్షేమ సమితి,బాలల పరిరక్షణ విభాగం, శిశుగృహ అధికారులతో సమీక్ష నిర్వహించారు.

2లో..

దీపావళి పండుగల వేళ.. అక్రమ దందాకు చెక్

2లో..

సుమారు 1 కోటి 80 లక్షల విలువగల బాణాసంచా సీజ్

టాస్క్ ఫోర్స్ దాడుల్లో బయటపడ్డ అక్రమ దందా..

చిల్లర కాంటాలతో చిత్తవుతున్న పత్తి రైతు

2లో..

గ్రామాలలో విచ్చలవిడిగా అనాధికారిక కొనుగోలు

పట్టించుకోని మార్కెట్ అధికారులు

నర్సంపేట, అక్టోబర్ 22, ప్రభాతవార్త:

ఎంతో కష్టపడి రైతులు పండించిన పత్తిని మార్కెట్‌కు తరలించి అమ్ముకోక ముందే చిల్లర వ్యాపారాలు గ్రామ గ్రామాన తిరిగి తక్కువ రేటుకు కొనుగోలు చేసి ట్రాలీలు, డీసీఎంలలో పత్తిని గద్దల్లా తన్నుకుపోతున్నారు. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ విషయం తెలిసినప్పటికి చర్యలు తీసుకోవాల్సిన మార్కెట్ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. నర్సంపేట డివిజన్‌లో రైతులు ప్రతి సంవత్సరం తెల్లబంగారం తమ ఇంట సిరులు కురిపిస్తుందనే ఆశతో ఎప్పటిలాగే అధిక విస్తీర్ణంలో సాగు చేశారు. ఖరీఫ్ మొదలుకొని పంట చేతికి వచ్చే వరకు ఎన్నో ఇబ్బందులు పడుతూ పంట ఏరి ఇంటిలో నిల్వ చేసి మార్కెట్‌కు తీసుకుపోయి అమ్ముకుందామనే ఆలోచనలో ఉండగానే చిల్లర వ్యాపారులు గ్రామ గ్రామాన తిరుగుతూ పత్తి కొనుగోలు చేస్తామంటూ ట్రాలీలు, ఎలక్ట్రిక్ కాంటాలు సిబ్బందితో ఇంటింటికి తిరిగి బలవంతంగా పత్తి కొనుగోలు చేస్తున్నారు. తాత్కాలిక అవసరాలను గుర్తించిన రైతులు మార్కెట్‌కు పోతే ప్రయాణ ఖర్చులు ఇతర ఖర్చులు అవుతాయనే భావనతో ఇంటిముందుకు వచ్చిన కాళ్లబేరాన్ని ఎందుకు పోగొట్టుకోవాలనే ఆలోచనతో ఇంట్లో నిల్వ చేసిన పత్తిని మధ్య దళారి దొంగలకు తగలపెడుతున్నారు.

కలెక్టర్ సంతకం ఫోర్జరీ...!

క్ర.సం.	Latitude	Longitude
1	18.225458	79.864867
2	18.224821	79.865063
3	18.225974	79.864654
4	18.226442	79.864936
5	18.225864	79.865474
6	18.22529	79.865181



మొదటిపేజీ తరువాయి

పల్లెలలో సైతం భూముల ధరలన్నీ ఆకాశాన్ని అంటుతున్న ఈవేళ.. 40 వేలకే నాలుగు ఎకరాల భూమి అంటే ఎవరైనా ఆగుతారా...? నకిలీ పాస్ పుస్తకాల దంధాలో బేరం కుదిరిందే మొదలు... పని పక్కాగా జరిగితే

కాసుల కమిషన్లు లెక్కేసుకోవడమే తరువాయి...

ములుగు జిల్లా కేంద్రంలో అటవీ భూముల పోడు పట్టాలను ఆసరాగా చేసుకుని ఏజెన్సీ గ్రామాల్లో 1/70 చట్టం అమలులో ఉండగానే పోడు పట్టాల పంపిణీ గుట్టు చప్పుడు కాకుండా జరుగుతున్న భూదందా ఇది.ములుగు జిల్లాలో పోడు భూముల పట్టాలకి నకిలీ పాసుపుస్తకాలు తయారుచేసి అడ్డదారులలో బ్యాంకులో రుణం పొందే తంతు వెలుగు చూసింది. విషయం పూర్వాపరాలలోకి వెళితే ములుగు మండలంలోని ఏజెన్సీ గ్రామాలకు చెందిన కొందరు రైతులు తమ పేరుపై నాలుగు ఎకరాల చొప్పున పోడు భూముల పట్టాలు పొందినట్టు తెలిసింది. పట్టాలు పొందిన రైతులు జంగాలపల్లి యూనియన్ బ్యాంకులో సంప్రదించి తమకు రుణాలను మంజూరు చేయాలని కోరారు. నిబంధనల ప్రకారం గిరిజనులకే పోడు పట్టాలు రావాలి. కానీ గిరిజనేతరులకు పోడు పట్టాలు రావడం ఏమిటని సందేహం వచ్చిన బ్యాంకు మేనేజర్ పట్టాలను తీసుకెళ్లిన వారిని మందలించినట్టు తెలిసింది. దీంతో మూకుమ్మడిగా పట్టాలు పొందిన వారంతా ములుగు జిల్లా కేంద్రంలోని మరో బ్యాంకుకు వెళ్లి రుణాలు కోసం దరఖాస్తు చేసుకున్నట్టు వినికిడి. సదరు బ్యాంకు మేనేజర్ నాలుగు ఎకరాల భూమికి రూ.లక్షా 30 వేల చొప్పున వ్యవసాయ రుణాలు మంజూరు చేసి, ఇన్సూరెన్స్ కింద రూ.30 వేల చొప్పున కట్ చేస్తున్నట్టు తెలిసింది. పట్టా వచ్చిన భూమి ఎక్కడ ఉందో తెలియని సంబంధిత వ్యక్తులు వచ్చిన రుణం ఇంతకు ఇంత నయం అనుకొని బ్యాంకు మేనేజర్ చెప్పిన దానికి ఒప్పుకొని ఇచ్చిన రుణాలను తీసుకుంటున్నట్టు జిల్లావ్యాప్తంగా తీవ్ర చర్చ జరుగుతున్నది. ప్రస్తుతం రుణాలు పొందిన వ్యక్తులు మరికొందరికి సైతం పట్టాలు అందిస్తామని చెప్పి గ్రామాల్లో బృందాలుగా ఏర్పడి డబ్బులను వసూలు చేసినట్టు ములుగు పరిసర ప్రాంతాల్లో పుకార్లు షికార్లు చేస్తున్నాయి.

పోడు భూముల నకిలీ పట్టా పాసుపుస్తకాల గుట్టు వీడిందిలా...

పోడు భూముల నకిలీ పట్టా పాసు పుస్తకాలతో రుణం పొందుతున్న వైనం ఆ నోట.. ఈ నోట.. నానుతు చివరికి ములుగు అటవీ శాఖ అధికారుల చెవిన పడింది.

పోడు భూముల నకిలీ పట్టా పాసు పుస్తకాలు పొందిన వ్యక్తులు ములుగు ఏపీజీవీబీ బ్యాంక్ లో రుణాలు పొందడానికి ప్రయత్నిస్తున్న విషయం బయటకు పొక్కింది.దీంతో హుటాహుటిన ములుగు ఎఫ్ఆర్ఓ శంకర్ తన బృందంతో ఏపీజీవీబీ బ్యాంకుకు చేరుకొని పోడు భూముల పట్టా పాస పుస్తకాలను పరిశీలించి అవి నకిలీవని ధ్రువీకరించి స్వాధీనం చేసుకున్నారు.

పోడు భూముల నకిలీ పట్టా పాస్ పుస్తకాల తయారీ ముఠా గుట్టు చేదించారు.

చందవత్.భద్రు (నర్సంపేట) అనే అనుమానితుడిని అదుపులోకి తీసుకొని విచారించగా అనేక విషయాలు బయటపడ్డాయి. తాటిపాముల. రాజు ,గణేష్ ప్రింటర్స్ వరంగల్ కు చెందిన వ్యక్తి పోడు భూముల నకిలీ పట్టా పాస్ బుక్కులు తయారీ చేసి ఇచ్చి, ఒక్కొక్క పుస్తకానికి 2500/- తీసుకున్నాడని,కలెక్టర్ ,డీఎఫ్ఓ, ఐటీడీఏ పీవో సంతకాలు కూడా ఫోర్జరీ చేశాడని తేలింది.

క్యూఆర్ కోడ్ క్రియేట్ చేసిన ఇచ్చిన భూక్య వెంకన్న (నర్సంపేట), ఒక్కొక్క క్యూఆర్ కోడ్ కి 2500/-తీసుకున్నాడని తెలిపారు.

హేలో గ్రామ్ తయారీలో కీలకంగా వ్యవహరించిన బానోత్ హరికిషన్ నాయక్(మహబూబాబాద్) ఒక్కొక్క హేలో గ్రామ్ కి 2000/-రూపాయలు తీసుకున్నాడు. ఓ ప్రైవేట్ కళాశాలలో లెక్చరర్ గా పని చేస్తున్న ధరావత్ కిషన్ (నర్సంపేట) తన వంతుగా బ్యాంకు రుణం పొందడం కోసం ఎఫ్ఆర్ఓ సిఫర్స్ లెటర్ ను నకిలీది తయారుచేసి చేసి ములుగు ఎఫ్ఆర్ఓ పి.రవి కిరణ్ పేరుతో సంతకం ఫోర్జరీ చేసి పోడు భూముల నకిలీ పట్టా పాసు పుస్తకాలతో బ్యాంకులో రుణం పొందే వారికి అందజేశారు.

ఇంఛన్ చెరువుపల్లి కి చెందిన జాటోత్.రాజ్ కుమార్ రాజ్ కుమార్ ఎఫ్ఆర్సి చైర్మన్ ఆయన ఇతను ఒరిజినల్ పోడు భూముల పట్టా పాస్ పుస్తకాన్ని చందావత్ బద్రుకి ఇవ్వగా అతను ఒరిజినల్ పాస్ పుస్తక నమూనాన్ని చూసి, పోడు భూముల నకిలీ పట్టా పాస్ పుస్తకం తయారీకి అవసరమైన సమాచారం తీసుకుని పోడు భూముల నకిలీ పట్టా పాస్ పుస్తకాల తయారీకి సహకరించారని,ఇంకా ఈ నకిలీ పాసు పుస్తకాలకు సంబంధించి మరింత సమాచారం రాబడుతున్నామని ములుగు ఎఫ్ఆర్ఓ శంకర్ తెలియజేశారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పూర్తి స్థాయిలో విచారణ చేపడితే పోడు పట్టాల అక్రమ జారీ దందా వెలుగులోకి రానున్నది.

చిల్లర కాంటాలతో చిత్తవుతున్న పత్తి రైతు

మొదటిపేజీ తరువాయి

రైతుల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుంటున్న దళారీ వ్యవస్థ మార్కెట్ రేటుకంటే క్వింటాకు రూ.వంద నుంచి 200 తక్కువ కొనుగోలు చేయడమే కాకుండా ఎలక్ట్రిక్ కాంటాలతో దర్జాగా మోసాలు చేస్తున్నారు. రైతులు చూస్తుండగానే వారి కల్లు కప్పి చేతిలో రిమోట్ పట్టుకొని యాభై కిలోల బస్తాను 40 కిలోలే చూపిస్తూ మోసం చేస్తున్నారు. అంతే ఈ లెక్కన చూస్తే ఒక రైతు క్వింటాకు 20 కిలోలు తెలియకుండానే మోసపోతున్నారు. మార్కెట్లో క్వింటా పత్తికి రూపాయలు 7500 నుంచి రూ.8వేల వరకు ధర పలుకుతుంటే చిల్లర కాంటా వ్యాపారస్తులు మాత్రం రూపాయలు 7వేలు ధర పెడుతున్నారు. పత్తి నాణ్యత లేదని, గింజా నాణ్యత లేదనే పేరుతో రైతులను ద్వంసం చేస్తున్నారు. చిల్లర వ్యాపారస్తులు తమ వెంట తీసుకొస్తున్న కూలీలతో కుమ్మక్కై రైతులకు మాయమాటలు చెప్పి పత్తిని విక్రయించే విధంగా చూస్తున్నారు. ఇటీవల కాలంలో నర్సంపేట డివిజన్కు ఉమ్మడి కరీంనగర్ జిల్లా, కోరుట్ల ప్రాంతం నుంచి కొంత మంది దళారులు డివిజన్లో తిష్ట వేసి ఉదయం లేవగానే గ్రామాల్లో తిరిగి పత్తిని కొనుగోలు చేసి ఇది వరంగల్ ఎనుమాములు మార్కెట్లోనే విక్రయిస్తూ అధిక ధర పొందుతున్నారు. ఇలా రోజుకు వందల క్వింటాళ్ల కొనుగోలు చేస్తూ రైతుల జీవితాలతో ఆడుకుంటున్నారు. తతంగమంతా తెలిసినప్పటికి మార్కెట్ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. నర్సంపేట మండలంలో పాటు చుట్టుపక్కల మండలాల్లోని గ్రామాల్లో ప్రతి రోజు చిల్లర కొనుగోలు దారులు దర్శనమిస్తూనే ఉంటారు. అంతేకాకుండా స్థానిక నర్సంపేట మార్కెట్లో అడ్తివ్యాపారులుగా చలామణి అవుతున్న కొంత మంది సైతం గ్రామాలు తిరుగుతూ చిల్లర కాంటాలతో పత్తి కొనుగోలు చేపడుతున్నారు. ఒకపక్క అధిక పెట్టుబడులు పెట్టి గింజలు రాక పెట్టిన పెట్టుబడి వస్తుందో రాదో అనే బెంగతో ఉన్న రైతులను ఇలా చిల్లర వ్యాపారులు మోసం చేస్తూ వారి రక్తాన్ని పీల్చుకుతింటున్నారని చెప్పవచ్చు.పత్తి పంట చేతికి వచ్చినప్పటికి మార్కెట్లో సిసిఐ కొనుగోళ్లు ప్రారంభించకపోవడం వలన రైతులు తాత్కాళిక అవసరాల కోసం పత్తిని దళారులకు తగలబెట్టాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఇప్పటికైనా మార్కెట్ శాఖ అధికారులు స్పందించి సిబ్బందిని గ్రామాలలో ప్రత్యేక నిఘా వేసి చిల్లర కొనుగోలు అరికట్టాలని కోరుతున్నారు.

చర్యలు తీసుకుంటాం: మార్కెట్ కార్యదర్శి....

గ్రామాలలో చిల్లర వ్యాపారస్తులు విచ్చలవిడిగా పత్తి కొనుగోలు చేస్తున్నారని మార్కెట్ కార్యదర్శి రెడ్యానాయక్ దృష్టికి తీసుకుపోగా కొనుగోళ్లు ఆపేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులు తమ పత్తి పంటను చిల్లర వ్యాపారస్తులకు విక్రయించ కూడాదని మార్కెట్కు తీసుకొస్తే అధిక ధరలకు కొనుగోలు చేసేందుకు సహకరిస్తామన్నారు.

రోడ్డు భద్రతకు చర్యలు చేపట్టాలి

ప్రభాతవార్త-సుబేదారి:

జిల్లాలో రోడ్డు భద్రతకు సంబంధించి అన్ని చర్యలు తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్,జిల్లా రోడ్డు భద్రత కమిటీ చైర్మన్ పి.ప్రావీణ్య వివిధ శాఖల అధికారులను ఆదేశించారు.మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో రోడ్లు,భవనాల శాఖ ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ రోడ్ సేఫ్టీ కమిటీ (డిఆర్ఎస్పి) సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో ఆర్ అండ్ బి, పోలీస్, రవాణా, మున్సిపల్, ఆర్టీసీ, జాతీయ రహదారులు,వైద్య ఆరోగ్యశాఖ, తదితర శాఖల ఉన్నతాధికారులు పాల్గొని రోడ్డు భద్రతకు తీసుకుంటున్న చర్యల గురించి సమావేశంలో వివరించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.ప్రమాదాలు చోటు చేసుకున్న ప్రాంతాలను గుర్తించి నివారన చర్యలు చేపట్టాలన్నారు.రోడ్డు ప్రమాదాలపై కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు.జాతీయ రహదారుల శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న రోడ్డు నిర్మాణాల పనులను 15 రోజుల్లోగా పూర్తి చేయాలన్నారు.వరంగల్ ఎన్ఐటీతో ఎన్జీవో సంస్థ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.ఈ సమావేశంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్వీని తానాజీ, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ ఈఈ సురేష్ బాబు, డీసీపీలు రవీందర్, సలీమా, ఏసీపీలు కిషోర్ కుమార్, దేవేందర్ రెడ్డి, తిరుమల్, సత్యనారాయణ, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

శిశుగృహాను సందర్శించిన కలెక్టర్

మొదటిపేజీ తరువాయి

కాగా శిశు గృహంలో ప్రస్తుతం ఉమ్మడి వరంగల్ జిల్లాకు సంబంధించిన వదిలివేయబడిన పిల్లలకు,సరెండర్ చేసిన పిల్లలకు,రక్షణ సంరక్షణ అవసరం ఉన్న పిల్లలకు ఆయా జిల్లాల బాలల సంక్షేమ సమితి వారి ఆదేశాల మేరకు ఆశ్రయం కల్పిస్తున్నట్లు జిల్లా సంక్షేయ అధికారి జె జయంతి తెలియజేశారు.ప్రస్తుతం 11 మంది పిల్లలు ఆశ్రయం పొందుచున్నారని ఒకరికి దత్తత ప్రక్రియను ఎంపిక కాబడగగా మరో ఇద్దరు టైం లైన్లో ఉన్నారని మిగతా వారు రక్షణ సంరక్షణ అవసరం ఉన్న పిల్లలని తెలియజేశారు.ప్రస్తుతం ఒకే శిశు గృహలో రెండు యూనిట్లు కొనసాగుచున్నవని దీనివల్ల నిబంధనల ప్రకారం కెపాసిటీ సరిపోదని తెలియజేయగా హనుమకొండ, వరంగల్, జనగాం జిల్లాలను కలిపి హనుమకొండ సెంటర్ పాయింట్గా ఒక యూనిట్, మహబూబాబాద్ ములుగు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలను ఒక యూనిట్గా కలిపి మహబూబాబాద్ జిల్లాను సెంటర్ పాయింట్గా చేయాలని అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా సంక్షేమ అధికారిని ఆదేశించారు.అలాగే వెకెన్సీ ఉన్న ఆయా పోస్టుల గురించి రాష్ట్ర సంచాలకులకు తెలియజేసి నియామక ఏర్పాట్ల కోసం చర్యలు తీసుకోవాలని మరియు జిల్లాల్లోలోని జిఎంహెచ్ మదల్ మిల్క్ బ్యాంక్ నుండి శిశు గృహ పిల్లలకు పాలు అందించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె లలితా దేవి, జిల్లా బాలల సంక్షేమ సమితి చైర్పర్సన్ అన్నమనేని అనిల్ చందర్ రావు, సభ్యులు డాక్టర్ పరికి సుధాకర్, జిల్లా బాలల పరిరక్షణ ఇన్చార్జ్ అధికారి ఎస్ ప్రవీణ్ కుమార్, ఇన్స్టిట్యూషనల్ ప్రొటెక్షన్ అధికారి ఎం మౌనిక,శిశు గృహ మేనేజర్ దూడం నగేష్, సోషల్ వర్కర్ సంగి చైతన్య తదితరులు పాల్గొన్నారు.

దీపావళి పండుగల వేళ..అక్రమ దందాకు చెక్

సుమారు 1 కోటి 80 లక్షల విలువగల బాణాసంచా సీజ్

టాస్క్ ఫోర్స్ దాడుల్లో బయటపడ్డ అక్రమ డంప్..

హనుమకొండ బ్యూరో,ప్రభాతవార్త

దీపావళి పండుగల వేళ వరంగల్ జిల్లాలోని తూర్పు నియోజకవర్గంలో పటాకుల అక్రమ జీరో దందా జోరుగా నడుస్తోంది. పండగ సీజన్ ను దృష్టిలో పెట్టుకుని ముందస్తుగానే భారీగా బాణాసంచా తెచ్చి గోదాముల్లో నింపేస్తున్నారు. గత కొంతకాలంగా అనుమతులతో పాటు కనీస భద్రతా చర్యలు కూడా తీసుకోకుండానే నిల్వ చేస్తున్నారు.. అనే పక్కా సమాచారంతో వరంగల్ టాస్క్ ఫోర్స్ తనిఖీల్లో పెద్ద ఎత్తున అక్రమ ఫైర్ దంపులు బయటపడ్డాయి. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే వరంగల్ పోలీస్ కమిషనర్ వ్యాపారస్తులతో మంగళవారం సమావేశం నిర్వహించిన రోజే ఈ ఘటన చోటు చేసుకోవడంతో ఎన్నో సంవత్సరాలుగా బాణాసంచా విచ్చలవిడిగా దందా నిర్వహించే

నిర్వాహకులకు టాస్క్ ఫోర్స్ పోలీసులు చెక్ పెట్టినట్టు కనిపిస్తోంది. వరంగల్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ఆదేశాల మేరకు మంగళవారం టాస్క్ ఫోర్స్ ఎ సి పి ఎ. మధుసూదన్ ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ పోలీసులు మట్టెవాడ, ఇంతేజార్గంజ్ పోలీసులు కలిసి సంయుక్తంగా నమ్మదగిని సమాచారం మేరకు వరంగల్ పరిధిలో, ఓల్డ్ బీట్ బజార్ లోని 1. వజినేపల్లి రమేష్ & బ్రదర్స్ షాప్.. 2. శ్రీ సాయి ఫైర్క్రాకర్స్ నందు తనిఖి చేయగా సుమారు 1 కోటి 80 లక్షల రూపాయల విలువ గల ఫైర్క్రాకర్స్ (బాణాసంచా) పర్మిషన్ తీసుకోకుండానే అమ్మడానికి అక్రమంగా నిల్వ ఉంచినట్లు గుర్తించారు. విచారణ లో భాగంగా నిలువ ఉంచిన బాణాసంచాను సీజ్ చేశారు. గత ఎన్నో సంవత్సరాలుగా ఫైర్ సేఫ్టీ అధికారులకు సంబంధిత అధికారులకు ఫిర్యాదులు అందిన వారికి అందుతున్న ముడుపుల కారణంగా స్పందించలేదనే ఆరోపణలు లేకపోలేదు. ఈ దాడుల్లో ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు, సిబ్బంది, పాల్గొన్నారు.

నిజాయితీని చాటుకున్న నల్లబెల్లి యువకుడు

-అభినందించిన మండల ప్రజలు

నల్లబెల్లి, అక్టోబర్ 22, ప్రభాతవార్త

తన బ్యాంకు ఖాతాలోకి పొరపాటున వేరే వారి డబ్బులు రూ.15000 రావడంతో వెంటనే వారి వివరాలు తెలుసుకొని మళ్లీ వారికి తిరిగి ఆ డబ్బులను పంపించి తన నిజాయితీని చాటుకున్న సంఘటన మండల కేంద్రంలో మంగళవారం చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళితే మండల కేంద్రానికి చెందిన పెండోట చంద్రమోహన్ ములుగు జిల్లా కేంద్రంలో ఓ ప్రైవేట్ డెలివరీ సంస్థని నిర్వహిస్తున్నాడు.ఈ నేపథ్యంలో మంగళవారం తన బ్యాంకు ఎకౌంట్‌లోకి పొరపాటున పదిహేను వేల రూపాయలు జమ కావడంతో ఇది గమనించిన చంద్రమోహన్ సంబంధిత బాధితుల వివరాలను తెలుసుకొని వెంటనే వారికి తిరిగి ఆ పదిహేను వేల రూపాయలను పంపించి తన నిజాయితీని చాటుకోవడంతో తన స్నేహితులతో పాటు మండల ప్రజలు అభినందించారు.

నెక్కొండ మండల కేంద్రంలో మల్టీపర్పస్ వర్కర్స్‌కు పూర్తయిన శిక్షణ కార్యక్రమం

నెక్కొండ, అక్టోబర్ 22, ప్రభాతవార్త

వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో మండలంలోని ప్రతి గ్రామానికి ఉన్న మల్టీపర్పస్ వర్కర్స్‌కి గ్రామంలో నిర్వహిస్తున్న పారిశుద్ధ్య,మరియు నీటి వసతులను ప్రతి గ్రామపంచాయతీలో మిషన్ భగీరథ శిక్షణ కార్యక్రమం మండలంలో గత నాలుగు రోజులుగా జరిగింది.గ్రామ మంచినీటి సహాయకులు మోటారు తదితర బాధ్యతమైన పనులను గత నాలుగు రోజులుగా ఎంపీడీవో కార్యాలయం నందు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ కార్మికులు గ్రామంలో మిషన్ భగీరథ మోటార్ రిపేరు పైన శిక్షణ పూర్తి కావడంతో సర్టిఫికేట్లు అందజేస్తున్న నెక్కొండ ఎంపీడీవో సునీల్ కుమార్, మిషన్ భగీరథ డిఇ అజహర్ సయ్యద్, ఎం.రాజేష్, ఐ.వంశీ మరియు గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్స్ భూక్యా నరేష్, వంగల శ్రీనివాస్, గజ్జల శివరాజు, పిట్టల రాజ్‌కుమార్, మోహన్, యకాచారి మరియు తదితర మిషన్ భగీరథ హెల్పర్ అనిల్ కుమార్‌లు పాల్గొన్నారు.

ఖానాపురంలో గంజాయి పట్టివేత

ఖానాపురం, అక్టోబర్ 22, ప్రభాతవార్త

ఆక్రమంగా గంజాయి తరలిస్తున్న వ్యక్తులను ఖానాపురం పోలీసులు పట్టుకొని అరెస్ట్ చేసిన సంఘటన మండలంలోని ఐనపల్లి గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది.సిఐ సాయిరమణ, ఎస్సై రఘుపతి తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం ఉదయం వాహనాల తనిఖీల్లో భాగంగా వాహనాలను తనిఖీ చేస్తుంటే ఇద్దరు వ్యక్తులు అనుమానస్పదంగా కనిపించడంతో వారిని పట్టుకొని విచారించగా గంజాయి తరలిస్తున్నట్లు తెలిపారు.భద్రాచలం నుండి వరంగల్ పరిసర ప్రాంతాలకు తరలిస్తున్నట్లు తెలిపారు.వీరినుండి 7 కిలోల 760గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.వీటి విలువ సుమారుగా 1లక్ష 94వేల రూపాయలు ఉంటుందని అన్నారు.గంజాయి తరలిస్తున్న భద్రాచలం జిల్లాకు చెందిన నాగేశ్వర్ రావు, కృష్ణను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది సుమన్, వీరస్వామి, రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా రజనీకాంత్

ఖానాపురం, అక్టోబర్ 22, ప్రభాతవార్త

వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం ఖానాపురం మండలం బుధరావుపేట గ్రామానికి చెందిన నందగిరి రజనీకాంత్(అడ్వకేట్)ను జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమిస్తున్నట్లు నియామక పత్రాన్ని నందగిరి రజనీకాంత్‌కు అందజేశారు.ఈ సందర్భంగా నందగిరి రజనీకాంత్ మాట్లాడుతూ ఈ నా నియామకానికి సహకరించిన వరంగల్ జిల్లా మరియు నర్సంపేట నియోజకవర్గ నాయకులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.నర్సంపేట నియోజకవర్గంతో పాటు వరంగల్ జిల్లాలో బీసీలను బలోపేతం చేసేందుకు నా వంతు కృషి చేస్తానని అన్నారు.

ఎస్‌బిఐ భీమా చెక్కు పంపిణీ

చెన్నారావుపేట, అక్టోబర్ 22, ప్రభాతవార్త

చెన్నారావు పేటలోని ఎస్‌బిఐ ద్వారా బాధిత కుటుంబానికి మంగళవారం భీమా చెక్కును అందించారు. మండలంలోని తిమ్మరా యినిపహాడ్ గ్రామానికి చెందిన దాసరి బాలస్వామి స్థానిక బ్యాంకులో క్రాప్ట్‌లోన్ తీసుకు న్నారు. అదేసమయంలో ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూ రెన్స్ చెల్లించారు.కాగా బాలస్వామి ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందారు.దింతో ఇన్సూ రెన్స్ ద్వారా అతని పేరు మీద 3లక్షలు మంజూరు అయ్యాయి.అట్టి భీమా చెక్కును బ్యాంకు మేనేజర్ మోహన్ క్రాంత్ మృతుడి భార్య రత్నమేరికి అందించారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అఫీసర్ కట్టస్వామి, క్యాషియర్ నవనీత చారి, సిబ్బంది సదిరం రాజు తదితరులు పాల్గొన్నారు.

నల్ల బ్యాడ్జిలతో ఉపాధ్యాయుల నిరసన

చెన్నారావుపేట, అక్టోబర్ 22, ప్రభాతవార్త

మండలంలోని పలు పాఠశాలల్లో ప్రభుత్వ ఉపాధ్యా యులు మంగళ వారం నల్లబ్యాడ్జిలతో నిరసన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన అలవెన్స్‌లు పెండింగ్‌లో ఉండడాన్ని నిరసించారు.ఈ మేరకు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు పిన్నింటి బాలాజీరావు, మండల అధ్యక్షుడు రమణయ్యలు మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం ఇప్పటివరకు ఉద్యోగులకు సంబంధించి ఎలాంటి ప్రయోజనం కలగలేదన్నారు.నేటికీ డీఏ, పిఆర్సి పెండింగ్‌లోనే ఉన్నాయన్నారు.ప్రభుత్వం స్పందించక పోతే దశల వారిగా శాంతియుతంగా నిరసన కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు.ఈ నెల 28న తాసీల్దార్ కార్యాలయంలో నవంబర్ 5న కలెక్టర్ కార్యాలయంలో 23న హైదరాబాద్‌లోని ఇందిరపార్క్ వద్ద నిరసన ఉంటుందన్నారు.

కొమురం భీమ్ ఆశయ సాధన కోసం నిరంతరం పాటుపడాలి

దుగ్గొండి, అక్టోబర్ 22, ప్రభాతవార్త

కొమురం భీమ్ ఆశయ సాధన కోసం చేయిచేయి కలిపి నిరంతరం పాటుపడాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కాళీదాస్ అన్నారు.మండలంలోని మహ్మదపురం హైస్కూల్లో మంగళవారం కొమురం భీమ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ముందుగా చిత్రపటానికి పూలమాల వేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదీవాసుల హక్కుల సాధన కోసం అలుపెరగని పోరాటం చేశారన్నారు.తెలుగు ఉపాధ్యాయుడు మన్నెం బాబు మాట్లాడుతూ గిరిజనుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటాలు చేశారన్నారు.కొమురం భీమ్ గురించి విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరేందర్, ఊర్మిళ, ఇంద్రసేనరెడ్డి, రమేష్, రామదాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నేరాలు-దారుణాలు

కొత్త రుణాల పంపిణీ ప్రక్రియ చేపట్టాలి

-డిసిఓ నీరజ

చెన్నారావుపేట, అక్టోబర్ 22, ప్రభాతవార్త

రైతులకు సకాలంలో అందించాల్సిన కొత్తపంట రుణాలు పంపిణీ జాప్యం చేయకుండా ప్రక్రియ ప్రారంభించాలని జిల్లా సహకార శాఖ అధికారిని నీరజ అన్నారు.చెన్నారావుపేటలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని మంగళవారం సాయంత్రం సందర్శించారు. సొసైటీలోని పలు రికార్డులు రిజిస్టర్లను పరిశీలించారు.అనంతరం సొసైటీ చైర్మన్ ముద్దసాని సత్యనారాయణ రెడ్డి సమక్షంలో సీఈవో వాళ్ళ అంశాలపై చర్చించారు.ప్రభుత్వ ఆదేశాల సహకార శాఖ నిబంధనల మేరకు అర్హులైన ప్రతి రైతుకు పంట రుణాలు ఇవ్వాలన్నారు. చెన్నారావుపేట సంఘానికి రాష్ట్రంలోని ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. అలాంటి సంఘం ఇలా వ్యవహరించడం తగదన్నారు.రైతు సభ్యుల సంక్షేమానికి కృషి చేస్తేనే గుర్తింపు ఉంటుందన్నారు.ఎలాంటి సమస్యలు ఉన్న పక్కనపెట్టి రుణాల పంపిణీకి చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చింతకింది వంశీ, సొసైటీ సీఈవో చిట్టె రవి, డైరెక్టర్లు పాల్గొన్నారు.

జాతీయస్థాయి రెజ్లింగ్ పోటీలకు కస్తూర్భా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థిని ఎంపిక

దుగ్గొండి, అక్టోబర్ 22, ప్రభాతవార్త

మండలంలోని మల్లంపల్లి కస్తూర్భా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థిని బి.అంజలి జాతీయస్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల స్పెషల్ ఆఫీసర్ మంజుల అన్నారు.మండలంలోని మల్లంపల్లి పాఠశాలల్లో మంగళవారం విద్యార్థినిని శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహబూబ్‌నగర్ నారాయణపేట జిల్లా ధన్వాడలో అక్టోబర్ 3, 4, 5 తేదీల్లో జరిగినటువంటి కుస్తీ పోటీల్లో ఎస్‌జిఎఫ్ 19 విభాగంలో 55కేజీల విభాగంలో కెజిబివి విద్యార్థిని గోల్డ్ మెడల్ సాధించారన్నారు.ఈనెల 23 నుండి 27 తేదీలలో ఢిల్లీలో జరిగే జాతీయస్థాయి రెజ్లింగ్ పోటీల్లో పాల్గొంటరన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడాలతో శారీరక మానసిక ఉల్లాసం పెంపొందిస్తుందన్నారు.ఆటలతో క్రమశిక్షణ వస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో పిఈటి లావణ్య, రెజ్లింగ్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు శానబోయిన రాజ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి యాదగిరి సుధాకర్, కోశాధికారి రాజు, విద్యార్థినిని అభినందించారు.

రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీలకు ఆదర్శవాణి విద్యార్థుల ఎంపిక

దుగ్గొండి, అక్టోబర్ 22, ప్రభాతవార్త

మండల కేంద్రం ఆదర్శవాణి పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల చైర్మన్ నగనబోయిన రవి అన్నారు.మండల కేంద్రం మంగళవారం ఆ పాఠశాలలో విద్యార్థులను ఘనంగా శాలువాలతో సన్మానం చేశారు.ఈనెల 20న ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి అండర్ 14, అండర్ 17 రెజ్లింగ్ పోటీలు హన్మకొండ జెఎన్ఎస్ జేటీయంలో ఐదుగురు క్రీడాకారులు రాష్ట్రస్థాయికి చొప్పరి రాంచరణ్ 35కేజీల విభాగంలో ఆకుల సాయితేజ 48కేజీల విభాగంలో ఎంబడి అజయ్ 62కేజీల విభాగంలో అక్షయ్,కొండ్ల రిత్విక్ 65కేజీల విభాగంలో రెజ్లింగ్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాలతో భవిష్యత్‌లో మంచి మార్గాలను చూపిస్తాయన్నారు.ఆటలతో స్నేహభావం పెంపొందిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ బత్తిని భిక్షపతి, ప్రిన్సిపల్ మణికంఠ, కోచ్ ఇటికల దేవేందర్, పీఈటీలు పాషా, విజయ్, సందీప్, చైతన్య, చందన, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాజకీయ కక్షతో కేసులు తగదు

-బిఆర్ఎస్ మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్

కాటారం, అక్టోబర్ 22, ప్రభాతవార్త

రాజకీయ కక్షతో బిఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షునిపై కేసు పెట్టడం తగదని బిఆర్ఎస్ పార్టీ కాటారం మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్ అన్నారు. మంగళవారం కాటారం మండలకేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు రామిళ్ల కిరణ్ నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఆసుపత్రిలో మందులు లేవా అని అడిగితే కేసులు పెట్టడం ఏంటని వారు ప్రశ్నించారు. ఆసుపత్రి వ్యవస్థ గురించి గతంలో పత్రికల ద్వారా ప్రజలకు ప్రభుత్వానికి తెలియజేసినట్లు తెలిపారు. దీంతో దానిని అవకాశంగా వాడుకొని కిరణ్‌పై అధికార అండదండలతో కేసులు పెట్టడం జరిగిందని ఆరోపించారు. సంబంధిత వైద్యాధికారిణీపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటే బాగుండు అనే కోణంలో ఉన్నట్లు మండల ప్రజలు ఉన్నట్లు తెలిపారు. అనంతరం వైద్యాధికారిణీపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో బిఆర్ఎస్ నాయకులు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఊర వెంకటేశ్వర రావు, కొంగోర్ల వెంకటస్వామి, గాలి నడువలి, పట్టణ అధ్యక్షుడు ఉప్పు సంతోష్, ఎస్టీసెల్ సబ్ డివిజన్ అధ్యక్షుడు తైనేని సతీష్, మండల నాయకులు జక్కు శ్రావణ్, దుర్గారావ్, జూడీ శ్రీశైలం, రామిళ్ల రాజబాపు, మానేం రాజబాపు, వంగల రాజేంద్ర చారి, తదితరులు పాల్గొన్నారు.

కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహాముత్తారం

అనారోగ్యంతో కిరాణ వ్యాపారి మృతి

కాటారం, అక్టోబర్ 22, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలకేంద్రమైన గారెపల్లికి చెందిన మాదారపు రమేష్ అనే కిరాణ వ్యాపారి మంగళవారం అనారోగ్యంతో మరణించినట్లు స్థానికులు తెలిపారు. మృతుడు రమేష్ గత కొన్నేళ్ల క్రితం స్థానిక వ్యాపారి మద్ది సత్యనారాయణ కూతురును వివాహం చేసుకొని ఇక్కడే స్థిరపడ్డాడు. మృతునికి భార్య స్వప్న, ఇద్దరు కుమారులు ఉన్నట్లు తెలిపారు. ఆకస్మాత్తుగా మృతి చెందడంతో రమేష్ మరణించడం పట్ల గారెపల్లి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

వేస్ట్ టు వెల్త్ ఎగ్జిబిషన్‌లో ప్రొబెల్ విద్యార్థుల ప్రతిభ

గణపురం, అక్టోబర్ 22, ప్రభాతవార్త

జిల్లా కేంద్రంలో నిర్వహించిన వేస్ట్ టు వెల్త్ ఎగ్జిబిషన్‌లో గణపురం మండల కేంద్రంలోని ప్రొబెల్ మోడల్ హైస్కూల్ విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ ప్రోగ్రాంలో జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ఈరోజు ప్రొబెల్ పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్ కృష్ణ గౌడ్ డైరెక్టర్ జగన్ ఎల్ యాదగిరి గౌడ్‌లు కన్సోలేషన్ బహుమతులను అందజేసి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఏది వేస్ట్ కాదని ప్రతిదాన్ని ఏదో ఒక ప్రొడక్ట్‌కి ఉపయోగించాలని వేస్ట్ తడి చెత్త పొడి చెత్త వంట రూమ్ లో వేరుచేసి దాన్ని తిరిగి కంపోస్ట్ ఎరువుగా ఉపయోగించుకోవచ్చని అన్నారు. తడిచెత్తను కంపోస్ట్ ఏరువుగాను ప్లాస్టిక్‌ని తిరిగి మళ్ళీ న్యూ ప్లాస్టిక్ గా తయారు చేయవచ్చని విద్యార్థులకు ఈ సందర్భంగా అవగాహన కల్పించారు.

మత్స్యశాఖ ఆధ్వర్యంలో చేప పిల్లల పంపిణీ

కాటారం, అక్టోబర్ 22, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో కాటారం మండలానికి సంబంధించిన 6మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలైన గంగపురి, విలాసాగర్, కొత్తపల్లి, ధన్వాడ, రేగులగూడెం, ఇబ్రహీంపల్లి సంఘాలకు 5లక్షల 40వేల ఉచిత చేప పిల్లలను మంగళవారం పంపిణీ చేసినట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మత్స్యశాఖ అధికారి అవినాష్ తెలిపారు. కార్యక్రమంలో కాటారం ఎంపిడిఓ అడ్డూరి బాబు, కాటారం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు, జిల్లా డైరెక్టర్ రాజబాబు, కొండంపేట సహకార సంఘం అధ్యక్షులు, జిల్లా డైరెక్టర్ శ్రీనివాస్, మత్స్యశాఖ ఫీల్డ్ ఆఫీసర్ రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్ కవిత, వేణు, డాటా ఎంట్రీ ఆపరేటర్ ప్రశాంత్‌తో పాటు మత్స్య సహకార సంఘాల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

అధిక లోడుతో వెళ్తున్న 4ఇసుక లారీల పట్టివేత

మహదేవపూర్(కాటారం), అక్టోబర్ 22, ప్రభాతవార్త

మహదేవపూర్ మండలంలో అధిక లోడుతో వెళుతున్న 4 ఇసుక లారీలను పట్టుకున్నట్లు మహదేవపూర్ ఎస్ఐ కె.పవన్ కుమార్ మంగళవారం తెలిపారు. ఎస్సై తన సిబ్బందితో ఎల్‌అండ్‌టి రోడ్డు మేడిగడ్డ వద్ద వాహన తనిఖీలను చేపడుతుండగా అప్పుడే పంకెన క్వారీ నుండి వస్తున్న ఇసుక లారీలను ఆపి వాటి యొక్క వే బిల్లులను తనిఖీ చేయగా, నిర్దేశించిన బరువు కంటే అధిక ఇసుకను కలిగి ఉన్నాయని అనుమానం వచ్చి, ఎస్ఐ కుదురుపల్లి వద్ద ఇసుకతో కూడిన లారీలను బరువు తూగించగా 4లారీలు నిర్దేశించిన బరువు కంటే అధిక లోడు ఇసుకను కలిగి ఉన్నట్లు గుర్తించారు. వెంటనే ఎస్సై పవన్ కుమార్ అట్టి లారీలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

స్కూల్ గేమ్స్‌లో రాష్ట్ర స్థాయి పోటీలకు గణపురం విద్యార్థి ఎంపిక

గణపురం, అక్టోబర్ 22, ప్రభాతవార్త

జిల్లా స్థాయిలో నిర్వహించిన ఎస్‌జీఎఫ్ క్రీడల్లో రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు గణపురం జడ్పీహెచ్ విద్యార్థి ఎంపికైనట్లు హెచ్ఎం సతీష్ కుమార్ తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఉమ్మడి జిల్లా స్థాయి సెలెక్షన్స్‌లో భాగంగా ఈ నెల 20న హన్మకొండలోని జేఎన్ఎస్ స్టేడియంలో క్రీడాకారుల ఎంపిక పోటీలు నిర్వహించారు. వాలీబాల్ విభాగంలో భూపాలపల్లి జిల్లా నుంచి 12 మంది విద్యార్థులు పాల్గొనగా, గణపురం జడ్పీహెచ్ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న ఎండీ. షారూఖ్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడని, ఈ నెల 28వ తేదిన పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన సందర్భంగా మంగళవారం పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించి, అభినందించారు. శకీరా బేగం, రాంబాబు, రమేష్, శ్రీనివాస్, హేమలత, దేవేందర్, సత్యనారాయణ, సదానందం, పీడీ సరిత తదితర ఉపాధ్యాయులు ఉన్నారు.

అంగన్ వాడి కేంద్రాలలో గ్రోత్ మేళ

చిట్యాల, అక్టోబర్ 22, ప్రభాతవార్త

మండలంలోని నైన్ పాక గ్రామంలో సుభద్ర, సుజాత, కరుణ అంగన్వాడి టీచర్స్ మంగళవారం గ్రోత్ మేళా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్య అతిధిగా అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి హాజరయ్యారు. ప్రతి నెల పుట్టిన నుండి ఐదు సంవత్సరాల పిల్లలందరి బరువులు, ఎత్తులు, అంగన్వాడి కేంద్రంలో చూడడం జరుగుతుందని చెప్పారు. అప్పుడే పిల్లలు వయసుల వారిగా పెరగాల్సిన బరువు ఎత్తు సరిగ్గా ఉన్నారా ఏదైనా ఆరోగ్య సమస్యలు ఉన్న చిన్న వయసులోనే గుర్తించి మెడికల్ సిబ్బంది సహాయంతో పిల్లలను ఆరోగ్యవంతులుగా తయారు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కీలకమైన దశ ఐదు సంవత్సరాలలోపు పిల్లలు, శారీరక మానసిక కండరాల అభివృద్ధితో పాటు ఆలోచన శక్తి మెదడు పెరుగుదల, వికాసము అభివృద్ధి చెందుతుందనీ తెలిపారు. మెడికల్ ఆఫీసర్ మౌనిక ఎంపీడీవో రామకృష్ణ, సూపర్వైజర్ జయపద్ర హెల్త్ సూపర్వైజర్ సుగుణ కుమారి ఆశ వర్కర్ అధిక సంఖ్యలో మహిళలు హాజరైనారు.

చెకుముకి సైన్స్ సంబరాలను విజయవంతం చేయాలి

గణపురం, అక్టోబర్ 22, ప్రభాతవార్త

జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి సైన్స్ సంబరాలను విజయవంతం చేయాలని గణపురం మండల విద్యాధికారి ఊరగొండ ఉప్పలయ్య కోరారు. మంగళవారం గణపురం మండల విద్యావనరుల కేంద్రం ఆవరణలో చెకుముకి సైన్స్ అధికారి బర్లస్వామి, జన విజ్ఞాన వేదిక మండల కన్వీనర్ శివశంకర్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక మండల కన్వీనర్ శివశంకర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు జనవిజ్ఞాన వేదిక కృషి చేస్తోందన్నారు. దీనిలో భాగంగా విద్యార్థులకు చెకుముకి సైన్స్ సంబరాలు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తోందన్నారు. చెకుముకి పరీక్ష నవంబర్ 07న పాఠశాల స్థాయిలో, నవంబర్ 27న మండల స్థాయి, నవంబర్ 28న జిల్లా స్థాయిలో, డిసెంబర్ 14,15,16 తేదిలలో రాష్ట్ర స్థాయిలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలతో ప్రతి ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో 8,9,10 చదువుతున్న విద్యార్థులు అందరూ పరీక్షకు హాజరయ్యేలా సైన్స్ ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు దేసు సతీష్ కుమార్, దూలం కుమారస్వామి, తదితర ఉపాధ్యాయులు ఉన్నారు.

చట్ట విరుద్ధ కార్యక్రమాలు చేపడితే చర్యలు తప్పవు

-యువత విద్యనభ్యసించి ఉన్నత స్థానంలో నిలవాలి

-మహదేవపూర్ ఎస్సై కె.పవన్ కుమార్

-బ్రాహ్మణపల్లిలో కార్డెన్ సర్చ్

మహదేవపూర్(కాటారం), అక్టోబర్ 22, ప్రభాతవార్త

చట్ట విరుద్ధ కార్యక్రమాలు చేపడితే చర్యలు తప్పవని మహదేవపూర్ ఎస్సై కె.పవన్ కుమార్ అన్నారు. మంగళవారం మహదేవపూర్ మండల బ్రాహ్మణపల్లి గ్రామంలో ఉదయం మహదేవపూర్ ఎస్సై కె.పవన్ కుమార్ ఆధ్వర్యంలో కార్డెన్ సర్చ్ నిర్వహించారు. గ్రామంలో ఇంటింటా క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. ఇండ్లలో గల వాహనాలను తనిఖీ చేసి వాటి పత్రాలను పరిశీలించారు. అనంతరం గ్రామంలోని ప్రధాన కూడలి వద్ద గ్రామస్థులతో సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఎస్సై కె.పవన్ కుమార్ మాట్లాడుతూ..గ్రామంలో ఎలాంటి చట్ట విరుద్ధమైన కార్యక్రమాలకు, పనులకు చోటు ఇవ్వద్దని, నిషేధిత గుడుంబా ఎవరు అమ్మొద్దని, అసాంఘీక కార్యక్రమాలకు దూరంగా ఉండాలని తెలిపారు. ఎవరైనా అనుమానస్పదమైన వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. అలాగే యువత బాగా చదువుకొని ఉన్నత స్థానంలో స్థిరపడాలని ఆశించారు. గ్రామంలో ఎటువంటి సమస్యలు ఉన్న పోలీసులకు తెలపాలని సూచించి సీసీ కెమెరాల ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో మహదేవపూర్ కానిస్టేబుల్ కిరణ్, తిరుపతి, అనంత్, తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక పోలీసు దళం(10) పాల్గొన్నారు.

కేయూ ఇంజనీరింగ్ విద్యార్థినిలకు ప్రాంగణ నియామకాల్లో ఉద్యోగాలు

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 22 ప్రభాతవార్త :

కేయూ మహిళా ఇంజనీరింగ్ విద్యార్థినిలు పదిమందికి హైదరాబాద్‌లోని ట్రూక్ 3డి ఎఐ సంస్థలో ప్రాంగణ నియామకాలు పొందినట్లు ప్రిన్సిపాల్ డా.కె.భిక్షాలు తెలిపారు. వీరికి వార్షిక వేతనం రూ.7లక్షలు ఉంటుందని, డిసెంబరు నెల నుంచి వీరు ఇంటర్న్‌షిప్‌కు హాజరు కావాల్సి వస్తుందని, జూన్ 2025నుంచి పూర్తిస్థాయిలో విధులు నిర్వహించవలసి వస్తుందని ఆయన తెలిపారు. ప్రాంగణ నియామకాలు పొందిన వారిలో జమల్పురి అక్షిత, ఉదారి చిన్నారి, సనవోనిశ్రుతి, ఎం.చందన, కందుల మేఘనా, పసునూటి శ్రీలక్ష్మీ, మౌనికారెడ్డి, వేల్పుల జాహ్నవి, భూక్యమైబు, జన్ను సౌమ్యశ్రీ ఉన్నట్లు తెలిపారు. వైస్‌చాన్సలర్ ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్

ఆచార్య పి.మల్లారెడ్డి, విద్యార్థినిలను అభినందించారు. కార్యక్రమంలో కిరణ్‌కుమార్, డా.స్వప్న, డా.వెంకటేశ్, డా.వాణిశ్రీ పాల్గొన్నారు.

కేయూ వీసీకి అభినందనలు తెలిపిన ఎమ్మెల్సీ

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 22 ప్రభాతవార్త :

కేయూ టీచర్స్ ఎమ్మెల్సీ అయిన అలుగుబెల్లి నర్సిరెడ్డి మంగళవారం వైస్‌ఛాన్సలర్ ప్రొ.ప్రతాపరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేయూ కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం అధ్యక్షులు డా.శ్రీధర్‌కుమార్ లోధ్, డా.గడ్డం కృష్ణ, డా.బండి వేణు, రవీందర్‌రాజు, పెండ్యాల రాజు, సదానందం తదితరులు పాల్గొన్నారు.

వీసీని సన్మానించిన ఫార్మసీ అధ్యాపక బృందం

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 22 ప్రభాతవార్త :

కేయూ వీసీగా నియమితులైన ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డికి యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మాసిటికల్ సైన్స్ విభాగానికి చెందిన డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ ఫార్మసీ ఆచార్య గాదే సమ్మయ్య, ఆచార్య జనపరెడ్డి కృష్ణవేణి, ప్రిన్సిపాల్ ఆచార్య ఎన్.ప్రసాద్, డా.సరూపరాణి, డా.నాగరాజు, ఆచార్య నరసింహారెడ్డి, డా.సాయిదాలు కలిసి పుష్పగుచ్ఛాలు అందచేసి శాలువాతో సన్మానించి అభినందనలు తెలియచేశారు. కార్యక్రమంలో కాంట్రాక్టు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకోవాలి

-హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

ప్రభాతవార్త-సుబేదారి:

ఆరోగ్యవంతమైన జీవనశైలిలో భాగంగా గర్భిణీలు, బాలింతలు పౌష్టిక ఆహారాన్ని తీసుకోవడంతో పాటు యోగ,ధ్యానాన్ని అలవర్చుకునే విధంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు.మంగళవారం వరంగల్ కాకతీయ వైద్య కళాశాల సమావేశ మందిరంలో ఆర్య జనని ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లకు క్షేత్రస్థాయిలో గర్భిణీలు, బాలింతలకు కల్పించాల్సిన అవగాహన కార్యక్రమాలపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఆరోగ్యవంతంగా ఉండేందుకు గర్భిణీలు,బాలింతలు ఉపయోగపడే యోగ,ధ్యానం ఆసనాలతోపాటు తీసుకోవాల్సిన పౌష్టికాహారం గురించి ఐసిడిఎస్ సూపర్వైజర్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు.ఈ శిక్షణ కార్యక్రమంలో పౌష్టికాహారం, యోగ, ధ్యాన ఆసనాలు ఇతర ఆరోగ్య సంరక్షణకు తీసుకోవాల్సిన వివిధ అంశాలను గురించి ఐసిడిఎస్ సూపర్వైజర్లు మండల స్థాయిలో అంగన్వాడీ టీచర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించే విధంగా ఈ శిక్షణ కార్యక్రమం దోహదప డుతుందన్నారు.మూడు పద్దతులను గర్భిణీ స్త్రీలు పాటించడం వలన శ్రేష్టమైన సంతానం కలుగుతుందని అన్నారు.ఈ శిక్షణా కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి జయంతి, ఆర్యజనని అధ్యక్షులు అనుపమ రెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు, ఐసిడిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాద దోపీడీ విధానాలకు ప్రత్యామ్నాయం మార్క్సిజం అంబేద్కర్ ఆలోచన విధానమే

-ఎంసిపిఐ(యు) పార్టీ పాలిట్ బ్యూరో సభ్యులు వల్లేపు ఉపేందర్ రెడ్డి

ప్రభాతవార్త-బాలసముద్రం:

దేశంలో పెట్రేగిపోతున్న మతోన్మాద దోపిడి విధానాలకు ప్రత్యామ్నాయ మార్క్సిజం అంబేద్కర్ ఆలోచన విధానమే ఏకైక ప్రత్యామ్నాయమని అందుకోసం నికరంగా నిలబడి ముందుకు సాగుతున్న పార్టీ ఎంసిపిఐ(యు) మాత్రమేనని పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు వల్లేపు ఉపేందర్ రెడ్డి అన్నారు.మంగళవారం ఎంసిపిఐయు హన్మకొండ జిల్లా కమిటీ సమావేశం అలాంకార్ సెంటర్‌లో ఉన్న కర్ర రాజిరెడ్డి ఇంట్లో జిల్లా కమిటీ సభ్యులు యండి ఉస్మాన్ అధ్యక్షతన నిర్వహించారు.ముందుగా యంసిపిఐయు వ్యవస్థాపకులు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు అసెంబ్లీ టైగర్ అమరజీవి మద్దికాయల ఓంకార్ 16వ వర్ధంతి సంధర్భంగా వారి చిత్ర పటానికి రాష్ట్ర కమిటీ సభ్యులు మాస్ సావిత్రి, కర్ర రాజిరెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వల్లేపు ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రజాస్వామ్యం ప్రమాదపు అంచుల్లో ఉన్నదని ఒకే దేశం ఒకే ఎన్నిక ఒకే మతం అంటూ భిన్నత్వంలో ఏకత్వాన్ని లౌకిక విలువలను మంటగల్పుతున్నారని రాజ్యాంగంలో సామాజిక తరగతులకు అంబేద్కర్ కల్పించిన హక్కులను అము చేయాకుండానే అడ్డుకుంటున్నారని అంబేద్కర్

ఆలోచన విధానాలను వంట కలు పుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు .వ ారి ర్క్సిజం దోపిడిని వ్యతిరేకిస్తే అంబేద్కర్ ఆలోచన విధానం సావ

ాజిక అణిచివేతను ధిక్కరించిందని ఇలాంటి పరిస్థితుల్లో సామాజిన ఆర్థిక శ్రమ దోపిడిని అరికట్టి దేశ ప్రజల మధ్య ఎలాంటి వైశ్యామ్యాలు లేని భారత సమాజం కోసవ మార్క్సిజాన్ని అంబేద్కర్ ఆలోచన విధానం జోడెద్దుల్లాగా అమలు కావడానికి పూనుకోవాలని అందుకు అడ్డుగా ఉన్న మనువాద కార్పొరేట్ అనుకూల పాలకులకు వ్యతిరేకంగా వర్గ సామాజిక ఐక్యతతో పోరాటాలను ఉధృతం చేయాలని అందుకు అమరజీవి మద్దికాయల ఓంకార్‌ని స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు గోనె కుమారస్వామి, జిల్లా కార్యదర్శి ఎన్‌రెడ్డి హంసరెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి నిలా రవీందర్, కార్యదర్శి వర్గ సభ్యులు గడ్డం నాగార్జున, మాస్ సావిత్రి, కర్ర రాజిరెడ్డి, చీపురు ఒదయ్య, కమిటీ సభ్యులు యండి ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి

జీవనాధారం పోయిందని రైతు ఆవేదన

భీమదేవరపల్లి, అక్టోబర్ 22, ప్రభాతవార్త :

గట్ల నర్సింగాపూర్ గ్రామంలో విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి చెందింది. బాధితుడు అయిన వేల్పుల రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం తన సొంత వ్యవసాయ భూమి వద్ద సోమవారం సాయం తం రెండు ఎడ్లను కట్టేసినాడు. సదరు రైతు మంగళవారం తెల ్లవారుజామున యధావిధిగా వ్యవ సాయ భూములందరికి వెళ్ళగా హై టెన్షన్ విద్యుత్ వైర్ తెగి ఎద్దుపై పడడంతో మృతి చెందినట్లు గుర్తించాడు. అనంతరం విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వగా విద్యుత్ సరఫరా నిలిపివేశారు. వరకు ఎద్దు విద్యుత్ ఘాతకానికి గురి కాకుండా ప్రమాదం తప్పిందని వాపోయాడు. తన జీవనాధారం ఎడ్లు అని ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు.

ఫ్రీ రిపబ్లిక్ డేకు ఎంపికైన కేయూ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 22 ప్రభాతవార్త :

కేయూ జాతీయ సేవాపథకం వాలంటీర్‌లు నవంబర్ 12నుంచి 21వరకు మహారాష్ట్ర జల్గాం, కేబీసీ నార్త్ మహారాష్ట్ర లో జరుగు వెస్ట్ జోన్ జాతీయ సేవాపథకం వాలంటీర్‌ల ఫ్రీ రిపబ్లిక్ డే క్యాంపుక ఆరుగురు ఎంపికైనట్లు వీరిలో జి.వెంకన్న, కోనేటి నాగరాజు, టి.రామచరణ్, టి.అంజలిదేవి, భానోత్ దివ్య, భానోత్ ఇందుప్రియ ఉన్నట్లు విశ్వవిద్యాలయ జాతీయ సేవా పథకం ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఆచార్య ఈసం నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు

కేయూ వీసీకి శుభాకాంక్షలు

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 22 ప్రభాతవార్త :

కేయూ పార్ట్‌టైం అధ్యాపకుల సంఘం అధ్యక్షులు డాక్టర్ వై.రాంబాబు ఆధ్వర్యంలో కేయూ నూతన వీసీగా నియమితులైన ఆచార్య ప్రతాప్‌రెడ్డికి శాలువాతో సన్మానంచేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా పార్ట్‌టైం అధ్యాపకుల సమస్యలను వీసీ ఆచార్య ప్రతాప్‌రెడ్డికి వివరించారు. సమస్యల పరిష్కారానికి కేయూ వీసీ సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు. కార్యక్రమంలో పార్ట్ అధ్యాపకుల సంఘం జనరల్ సెక్రటరీ డా.నరేందర్‌నాయక్, డా.ప్రగతి, తిరునాహరి శేషు, డా.ఎర్రబొజ్జు రమేష్, డాక్టర్ ఎన్.శ్రీధర్ పాల్గొన్నారు.

గ్రంథాలయ చైర్మన్ గా బాధ్యతలు తీసుకున్న రవి చందర్

కష్టపడి పని చేసిన వారికి పార్టీ గుర్తింపునిస్తుంది
రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి డా. సీతక్క

ములుగు, అక్టోబర్ 22, ప్రభాతవార్త : ములుగు గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా జీపంతరావు పల్లెకు చెందిన బానోతు రవి చందర్ పదవీ బాధ్యతలు చేపట్టారు. ములుగు జిల్లా కేంద్రంలో డీఎల్ఆర్ ఫంక్షన్ హాలులో జరిగిన పదవీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి డా. దనసరి అనసూయ (సీతక్క) ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బాధ్యతలు తీసుకున్న బానోత్ రవిచందర్ కు సీతక్క శుభాకాంక్షలు తెలిపారు. ములుగు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా మోసి పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని అన్నారు. దీపావళి లోపు రెండు లక్షల రుణమాఫీ తో పాటు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పథకానికి శ్రీకారం చుట్టబోతుందని ఇందిరమ్మ కమిటీలో ఉన్నవాళ్లు అర్హులను గుర్తించాలని రాబోయే రోజుల్లో రాష్ట్ర కార్పోరేషన్ పదవులతో పాటు డైరెక్టర్ పదువులు మరియు ములుగు మార్కెట్ కమిటీ తో పాటు ఏటూరునాగారం కొత్త మార్కెట్ కమిటీ పదవులు

వస్తాయని కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన వారిని గుర్తించి పదవులు ఇస్తామని మంత్రి సీతక్క తెలిపారు. అనంతరం నూతన గ్రంథాలయ చైర్మన్ రవి చందర్‌ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ ఎండీ. రియాజ్, శాప్ చైర్మన్ శివసేన రెడ్డి, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, ఎన్నికల ఇంచార్జీ కూచన రవళి రెడ్డి, తోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

భూ కబ్జాలు చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగి

తమకు న్యాయం చేయాలని బాధితుడి ఫిర్యాదు

ములుగు, అక్టోబర్ 22, ప్రభాతవార్త : గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామానికి చెందిన కొమురవెల్లి భూమిరెడ్డి అనే ప్రభుత్వ ఉపాధ్యాయుడు భూ కబ్జాలకు పాల్పడుతున్నాడని బాధితుడు ములుగు మండలం పాల్సాబ్ పల్లె గ్రామానికి చెందిన పి. కోటేశ్వర్ రావు తెలిపారు. బాధితుడి తెలిపిన వివరాల ప్రకారం, భూమిరెడ్డి అనే ప్రభుత్వ ఉపాధ్యాయుడు సర్వే నెంబర్ 1872/3 లో గూడూరు ఆనందుకు 5 ఎకరాలు పట్టా ఇచ్చింది. ఆ భూమిని అక్రమ పట్టా చేసుకొని పక్కనే ఉన్న సర్వే నెం. 1873/ఆ గా గల మా భూమి మీదకు వచ్చి మమ్మల్ని బెదిరిస్తున్నాడని తెలిపారు. గతంలో మేము వేసుకున్న వరిపంటపై గడ్డి మందు కొట్టి జేసీబి మరియు డోజర్ల తో నేను వెళ్లే సరికి నా పంటను ధ్వంసం చేస్తున్నాడని, పనులు ఆపమని అనగా నన్ను తిడుతూ కర్రతో కొట్టి కింద పడేసి గొంతు నులిమి చంపబోయాడని,

తప్పించుకొని వెంకటాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశానని, దీనిపై పోలీసులు విచారణ జరిపి కేసు నమోదు చేశారని ఆయన పేర్కొన్నారు. మరల ఐదు రోజులకు పొలం వద్దకు వెళ్లగా మళ్లీ జేసీబీ డోజర్‌లతో నా భూమిపై పనులు చేపిస్తున్నాడని ఆయన అన్నారు. 100 కు కాల్ చేయగా పోలీస్‌లు వచ్చి వెళ్లి పొమ్మన్నారని, భూమిరెడ్డి మళ్లీ వచ్చి దున్నుతూ నువ్వు వస్తే చంపేస్తా నీకు ఎవరు సాక్ష్యం చెప్పకుండా చేస్తానని వెళ్లి పోయాడని అన్నారు. ఈ సమస్యపై సోమవారం గ్రీవెన్స్‌లో కలెక్టరేట్‌లో దరఖాస్తు ఇచ్చానని కోటేశ్వర్ రావు తెలిపారు.

నేతకానిలు విద్యారంగంలో రాణించాలి

...నేతకాని కుల సంఘం రాష్ట్ర నాయకులు సునార్కని నారాయణ

ప్రభాతవార్త కన్నాయిగూడెం మంగళవారం డియసిలో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించినా సునార్కని రజిత,కుమ్మరి చంద్రశేఖర్,అను విద్యార్థులను నేతకాని కులసంఘం జిల్లా నాయకులు కొండగోర్ల పోషయ్య అధ్వర్యంలో నేతకాని కులస్థులు అభినందించి శాలువాతోసన్మానించారు, అదేవిధంగా ఎస్సి,ఎస్టి అట్రాసిటి మానిటరింగ్ కమిటి మెంబర్‌గా ఎన్నికైనా సునార్కని రాంబాబును ఘనంగా శాలవాతో సన్మానించారు.అనంతరం నేతకాని కుల సంఘం రాష్ట్ర నాయకులు సునార్కని నారాయణ,కావిరి చిన్నికృష్ణ,కుమ్మరి చిన్నవెంకటయ్య,మాట్లాడుతూ రాష్ట్రవాప్తంగా ఉన్నా నేతకాని కులస్థులు విద్యారంగంలో రాణించాలని అన్నారు.ఈ రాష్ట్రంలో మొదటి ప్రాధాన్యత గల ఉద్యోగలు సాధించి రాష్ట్రన్ని నడిపించేలా ఎదగాలని అన్నారు.ఈ



కార్యాక్రమంలో సునార్కని నర్సింగారావు,కుమ్మరి చంద్రబాబు,దుర్గం రమణయ్య,గోగు మల్లయ్య,బెడిక మల్లయ్య, కావిరి మొండయ్య జాడి సత్యం,జాడి దుర్గారావు పాల్గొన్నారు.

విద్యుత్ ఆర్టిజన్ కార్మికులను కన్వర్షన్ చేయాలని

మంత్రి సీతక్కను కలిసిన కే.టి.పి.పి ఆర్టిసన్ లు
కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా పర్మినెంట్ చేయాలి
కేటిపీపీ ఆర్టిజన్ జేఏసీ చైర్మన్ అల్లం ఓదెలు

వెంకటాపూర్, అక్టోబర్ 22, ప్రభాతవార్త : గత కొన్నేళ్లుగా విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిసన్ కార్మికులను పర్మినెంట్ చేశామని చెప్పి గత బిఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని, కొత్తగా ఏర్పడిన ప్రజా ప్రభుత్వం లోనైనా తమను పర్మినెంట్ చేసి కన్వర్షన్ చేయాలని కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్టు ఆర్టిజన్ జేఏసి చైర్మన్ అల్లం ఓదెలు ఆధ్వర్యంలో ఆర్టిజన్‌లు పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్కను మంగళవారం ములుగులో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీతక్క స్పందిస్తూ సమస్యను సంబంధిత శాఖా మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా చూస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కన్వీనర్ బీరెల్లి రాజు, కోల శ్యాం, మణి రత్నం, రాజు నాయక్, మడికంటి రమేష్, ఇసుగాల కుమార్, మేకల రాజ్ కుమార్, పుల్లూరి శ్రీనివాస్, శంకర్, శ్రీపాల్ తదితరులు పాల్గొన్నారు.

జంపన్న చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో 104 మందికి ఉచిత కంటి ఆపరేషన్లు

ములుగు, అక్టోబర్ 22, ప్రభాతవార్త : ములుగు జిల్లా కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ ములుగు నియోజవర్గ నాయకులు, జంపన్న చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు భూక్య జంపన్న నాయక్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని శంకర కంటి ఆసుపత్రిలో ఉచితంగా 104 మంది నిరుపేదలకు కంటి ఆపరేషన్లు నిర్వహించారు. జంపన్న చారిటబుల్ ట్రస్టు ఇప్పుడు పేదలకు వరంగా మారింది. ట్రస్టు ప్రారంభించిన అతికొద్ది కాలంలోనే ప్రజల్లో మంచి ఆదరణ పొందుతుంది. నిరుపేదలకు తన వంతు సహకారం అందించాలన్నదే లక్ష్యంగా జంపన్న చారిటబుల్ ట్రస్టు ఏర్పాటు చేసి పేదలకు ఎంతో సేవ చేస్తున్నారు. ములుగులో ఇటీవల కంటి పరీక్ష శిబిరం ఏర్పాటు చేసి 425 మందికి అన్ని రకాల పరీక్షలు చేయగా 104 మందికి ఆపరేషన్ అవసరమని తేలింది. వారిని హైదరాబాద్‌కు తీసుకెళ్లి శంకర కంటి ఆసుపత్రిలో జంపన్న నాయక్ దగ్గరుండి ఆపరేషన్లు చేయించారు. తిరిగి వారిని మంగళవారం ములుగుకు తీసుకువచ్చారు.

ములుగు వార్త

జన్మదినం రోజున మొక్కలు నాటిన విద్యార్థినీ

ములుగు, అక్టోబర్ 22, ప్రభాతవార్త :

ములుగు పట్టణానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు కొత్తపల్లి పోషన్న తన కుమార్తె కొత్తపల్లి ప్రజ్ఞ పుట్టిన రోజు సందర్భంగా తాను చదువుతున్న బండారుపల్లి మోడల్ స్కూల్ లో 5 మొక్కలు ఉపాధ్యాయులైన కృష్ణ, కొమురయ్య, కుమారస్వామి, పీఈటీ నాగరాజు సార్లు, విద్యార్థుల సమక్షంలో పెట్టించడం జరిగింది. ప్రతీ ఏటా తన పెళ్లిరోజు, కూతరు పుట్టిన రోజున పర్యావరణ పరిరక్షణను కాపాడేందుకు మొక్కలు నాటుతున్నారు. ఇప్పటి వరకు వివిధ ప్రాంతాల్లో 210 మొక్కలు నాటినట్లు తెలిపారు.

గ్రంథాలయ సంస్థ చైర్మన్‌ను సన్మానం చేసిన కాంగ్రెస్ నాయకులు

ములుగు, అక్టోబర్ 22, ప్రభాతవార్త :

ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవి చందర్ మంగళవారం ములుగు జిల్లా కేంద్రంలోని డీఎల్ఆర్ ఫంక్షన్ హాలులో జరిగిన కార్యక్రమంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరైన ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ భూపాలపల్లి జిల్లా నాయకులు ఎండీ. సుక్రు, వెంకటాపూర్ మండల అధ్యక్షులు చెన్నోజు సూర్యనారాయణ, నాయకులు జంగిలి రవి, మిల్లూరి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

జాకారం గర్ల్స్ హాస్టల్‌కు ప్రహరీ గోడ లేక అవస్థలు

ములుగు, అక్టోబర్ 22, ప్రభాతవార్త :

ములుగు జిల్లాలోనే జకారం ఎస్ఎంహెచ్ హాస్టల్ లో వార్డెన్ ఎవరు అని గుగులోతు రమేష్ నాయక్ అన్నారు. అనంతరం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సర్వే చేస్తూ సర్వేలో అనేకమైన సమస్యలు వచ్చాయని ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు రమేష్ తెలిపారు. జాకారం బాలికల హాస్టల్ లో కాంపౌండ్ వాల్ ఏ సమయంలో కూలిపోతుందోనని చెప్పలేని స్థితిలో ఉందని అన్నారు. అలా ఉండటం వలన విద్యార్థులకు ఇబ్బంది అయ్యే పరిస్థితి ఉందని ఆయన తెలిపారు. హాస్టల్ ఆవరణలో గడ్డి, చెట్లు ఎక్కువ పెరగటం వలన పాములు వచ్చే అవకాశం ఎక్కువగా ఉందని అదే విధంగా వంట షెడ్డు దగ్గర పాకూరు ఉండటం వలన విద్యార్థులు జారీ కింద పడే పరిస్థితి ఉందని, గేదెలు వస్తున్నాయని పేర్కొన్నారు. హాస్టల్ లో సమస్యలు పరిష్కరించాలని లేకుంటే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని రమేష్ హెచ్చరించారు.

సిపిఎం పార్టీ జిల్లా మహాసభలో జయప్రదం చేయండి

ఏటూరునాగారం రూరల్, అక్టోబర్ 22, ప్రభాతవార్త :

మండల కేంద్రంలో సిపిఎం పార్టీ 6వ మండల మహాసభ ఎండి యాకూబ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన తుమ్మల వెంకట్ రెడ్డి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ.. సిపిఎం పార్టీ రెండవ జిల్లా మహాసభ ఆదివాసీ ఉద్యమాల కేంద్రమైన ఏటూరునాగారంలో నవంబర్ 29, 30 నిర్వహించడం జరుగుతుంది. ఈ మహాసభలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై దేశంలో బిజెపి అవలంబిస్తున్న రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ నిరంతరం పోరాటాలు నిర్వహించింది. రైతు వ్యతిరేక చట్టాలకు వ్యతిరేకంగా సంస్కరణలను వేగవంతం చేస్తూ పబ్లిక్ రంగ ఆస్తులను కార్పొరేట్ కంపెనీలకు కారు చౌకగా అమ్ముతున్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ నిరంతరం సిపిఎం పార్టీ ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తున్నది అంతేకాకుండా జిల్లాలో ప్రధానంగా పోడు సాగుదారులకు పట్టాలు ఇవ్వాలని ములుగు జిల్లా రైతులకు గోదావరి నుండి సాగునీరు అందించాలని జిల్లాలో ఫారెస్ట్ రెవెన్యూ మధ్యన ఉన్న వివాదస్పద భూమి 40,000 ఎకరాలకు పైగా జిల్లాలో ఉన్నది. ఈ సమస్య వెంకటనే పరిష్కరించాలని నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్నాం. పార్టీ జిల్లా మహాసభలో చర్చించి భవిష్యత్తు కర్తవ్యాలు నిర్ణయించుకొని ఈ మహాసభ

తర్వాత పోరాటాలు రూపుదిద్దుకొని ప్రజలను సన్నద్ధం చేయడం కోసం ఈ మహాసభవేదిక కానుంది. కావున ప్రజలు. ప్రజాతంత్ర వాదులు, వ్యాపారస్తులు ఈ మహాసభలు జయప్రదం చేయవలసిందిగా విజ్ఞప్తి. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బిరెడ్డి సాంబశివ, జిల్లా కమిటీ సభ్యులు ఎండి దావూద్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అరుణ్, వసంత నాగయ్య, యాకూబ్, చిటమట రమేష్, బండారి నరసింహులు, బోట కృష్ణ, బైరబోయిన విష్ణు, ఎట్టి రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

పిల్లల అభిరుచులు తెలుసుకొని తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలి

బాలుడిని బంధువులకు అప్పగించిన పోలీసులు

ఏటూర్‌నాగారం, అక్టోబర్ 22, ప్రభాతవార్త: పిల్లల యొక్క అలవాట్లు, వారికి ఏది ఇష్టమో, ఏది కష్టమో తెలుసుకొని వారి పట్ల జాగ్రత్తలు వహించాలని ఏటూర్‌నాగారం ఎస్ఐ తాజుద్దీన్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం స్పోర్ట్స్ పాఠశాల ఏటూర్‌నాగారం నుండి ములుగు వెంకటాపురం మండలం బర్లగూడెం గ్రామానికి చెందిన జజ్జరి సుమలత, ఆనంద్‌ల కుమారుడు ముకేష్ 11 సంవత్సరాలు. పారిపోయిన బాలుడిని అప్పగించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ బాలుడి తల్లి పాఠశాలకు తీసుకొచ్చి పాఠశాలలో అడ్మిషన్ చేయితంచి తిరిగి ఇంటికి వెళ్లడం జరిగింది. పిల్లవాడికి చదువుకోవడం ఇష్టంలేక పాఠశాలలో ఉదయం అల్పాహారం తీసుకొని ఎవరికీ తెలియకుండా పాఠశాల నుండి బయటకు వచ్చి జాతీయ రహదారిపై పారిపోతుండగా, అటుగా వెళ్తున్న కానిస్టేబుల్ అజయ్‌కు కనిపించండంతో స్టేషన్‌కు తీసుకొచ్చి బాలుడి తల్లిదండ్రులకు, పాఠశాల యాజమాన్యం తెలిపి వారి బంధువు చింతా హరికృష్ణకు అప్పగించడం జరిగిందన్నారు. పిల్లలను బలవంత పెట్టే ఏ పని చేయించవద్దని, వారికి మంచిగా నచ్చజెప్పి వారిని మంచి మార్గంలో నడిపించాలని హాస్టల్స్‌లో ఉండటం ఇష్టంలేని పిల్లలను ఇంటి వద్ద పాఠశాలకే పంపితే సరిపోతుందని అన్నారు. పిల్లల పట్ల ప్రతి తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని ఎస్ఐ తాజుద్దీన్ సూచించారు.

గాలికి వదిలిన తాడ్వాయి పశువుల ఆసుపత్రి సమస్యలు

ఎన్నో ఏళ్లగా సహాయ వైద్యునితో నడుస్తున్న ఆస్పత్రి
మండల వ్యాప్తంగా వేలోది పశువులకు వ్యాధులు వస్త కష్టాలే
కాటాపురం గోపాలమిత్ర సహాయ వైద్యునికి చేదోడు, వాదోడుగా నిలిచారు
మండల వ్యాప్తంగా పశువులకు ఈ ఆస్పత్రే పెద్ద దిక్కు
జిల్లా కలెక్టర్ దృష్టి పెడితే సమస్య పరిష్కారమవుతుంది

తాడ్వాయి, అక్టోబర్ 22, ప్రభాతవార్త: గాలికి వదిలిన తాడ్వాయి పశువుల ఆస్పత్రి సమస్యలని రైతులను రైతులు ఆరోపిస్తున్నారు.వైద్యులు లేక ఇక్కట్లు పడుతున్నారు. ఎన్నో ఏళ్లగా వైద్యులు సిబ్బందిని నియమించలేదు. తాడ్వాయిలో ఉన్నటువంటి ఈ ఆస్పత్రే పెద్ద దిక్కుగా మారింది. మండల పరిధిలోని కాటాపురం క్లస్టర్, లింగాల క్లస్టర్‌లు ఉన్నాయి. ఈ ఏరియాలలో ఒకొక్క ఇంటికి దొడ్డెడు పశువులు ఉంటాయి. పశు వైద్యులు, సిబ్బంది లేరు. పశువులకు వైద్యం చేసే వారు లేక నానా అవస్థలు పడుతున్నారు. ఆస్పత్రి ఆవరణలో రేకుల షెడ్ వేయగా, కోతుల బెడదకు పగిలిపోయింది. మందులు కూడా వ్యాధులు తగ్గేవి రావడం లేదు. జనగల మందులనే పంపిస్తున్నారు. గాలి కుంటు, జబ్బ వాపు వ్యాధులు ప్రబలితే ఉన్న

మందులనే సరి పెడుతున్నారు. మిగతావి బయట తెచ్చుకోమని రైతులకు చెబుతున్నారు. సహాయ వైద్యులు అతనికి తోడుగా గోపాలమిత్ర పశువులకు టీకాలు వేస్తున్నారు. మండల వ్యాప్తంగా ఉన్న పశువులు అధికంగా ఉంటాయి. నర్సింగాపురంలో గొర్రెలు, మేకలు బాగా ఉన్నాయి. వర్షాకాలం వస్తే గాలి కుంటు తగిలి కాళ్ల డెక్కలలో కురుపులు అవుతున్నాయి. దీంతో మేకలు, గొర్రెలు నడవలేని స్థితిలో ఉంటూ అనారోగ్యానికి గురవుతున్నాయి. సహాయ వైద్యులు రాజు రైతులకు పలు సూచనలు చేస్తున్నారు. వేసవి ఎండలకు గుంటలలో వేడెక్కిన నీరు తాగడంతో పశువులు వ్యాధుల భారిన పడే అవకాశం ఉంది. ఇదిలా ఉండగా, పశువుల ఆస్పత్రులు వైద్యాధికారి, సిబ్బందిని నియమిస్తే మాకు ఈ ఇబ్బందులు ఉండవంటున్నారు. ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ దృష్టి పెట్టి ఆస్పత్రి అభివృద్ధికి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. ఐదు సంవత్సరాల కాలంగా సహాయ వైద్యులు రాజు మాత్రమే సేవలందిస్తున్నారు. పశువులు వ్యాధుల భారిన పడకుండా కాపాడ గలుగుతున్నారు. ఎంత కష్టమైన పనులైనా ఓపికతో చేస్తూ గోపాలమిత్రను వెంట తీసుకెళ్తున్నారు. వీరిద్దరి కష్టాన్ని రైతులు అభినందిస్తున్నారు.

ఏటూర్‌నాగారం వార్త

పాదయాత్ర పోస్టర్లను ఆవిష్కరించిన మాలమహానాడు నాయకులు

ఏటూర్‌నాగారం, అక్టోబర్ 22, ప్రభాతవార్త:

మాలమహానాడు ఆధ్వర్యంలో ఈనెల 25వ తేదీ నుండి భద్రాచలం నుండి హైదరాబాదు వరకు చేపట్టనున్నటువంటి పాదయాత్రకు సంబంధించిన పోస్టర్లను ఆ సంఘం నాయకులు స్థానిక ఎంపిడివో కార్యాలయ ఆవరణలో మంగళవారం ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల నాయకులు మాదరి రామయ్య, వేల్పుల సమ్మక్క, మాదరి రాంబాబు, గోస్కుల సారయ్య, దాసరి తిరుపతి, మాదరి మధు, చుక్కల వినోద్, గొట్టె శ్రీనివాస్, దాసరి విప్లవ కుమార్, పేయ్యాల రాకేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

బస్సు సర్వీస్‌లను పెంచాలి

ఏటూర్‌నాగారం, అక్టోబర్ 22, ప్రభాతవార్త:

ఏటూర్‌నాగారం నుండి వాజేడు మరియు వెంకటాపూర్ (నూగూర్) వెళ్లే బస్సు సర్వీస్ టిప్పులను పెంచాలని, సరైన సమయాల్లో బస్సు సర్వీస్‌లు లేక ప్రయాణికులు, విద్యార్థులు, ఉద్యోగులు నానా అవస్థలు పడుతున్నారని ఏటూర్‌నాగారం మాజీ సర్పంచ్ ఈసం రాంమ్మూర్తి, పిఏసిఎస్ డైరెక్టర్ మాదరి రామయ్య, గద్దల సత్యం,పళ్ల మహేష్‌లు అన్నారు. మంగళవారం ఆర్టీసి డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పైన తెలిపిన మార్గాలలో రెండు సర్వీస్ బస్ టిప్పులను పెంచాలని, ఉదయం 8.గంటలకు మరియు మధ్యాహ్నం 3. గంటలకు బస్సు టిప్పులను అ ధనంగా పెంచాలని ప్రజలు కోరుతున్నారు. గత బస్సు సర్వీస్‌లు ప్రజలకు అనుకూలంగా ఉండేదని దానిని దృష్టిలోకి తీసుకొని ఆర్టీసి అధికారులు ప్రయాణికులకు, ఉద్యోగులకు, విద్యార్థులకు అనుకూలంగా బస్సు సర్వీస్‌లు నడపాలని కోరుతున్నారు.

ఏటూర్‌నాగారంలో బస్ డిపోను పునర్మిణం చేయాలని వినతి

ప్రభాతవార్త కన్నాయిగూడెం

ఏటూర్‌నాగారంలోని బస్‌డిపోను పునార్మిణం చేయాలని, అందుకు నిధుల మంజూరు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఆర్టీసి డైరెక్టర్ భాను ప్రసాద్‌ను కలిసి వినతి పత్రం అందజేసినా బిజెపి దళితమోర్చ అధికార ప్రతినిధి, మాజీ ఎంపిపి జూడి రామరాజు. అలాగే ఏటూంనాగారంలో బస్ డిపో ఎర్పాటు చేయడం వలన అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. సత్తిస్‌ఘడ్, మహరాష్ట్ర అంధ్రప్రదేశ్ రాష్టలనుండి అధిక సంఖ్యలో ప్రయాణికులు ప్రయాణిస్తున్నారని, భవిష్యత్‌లో ఏటూర్‌నాగారం మీదుగా అధిక రవాణ జరిగే అవకాశం ఉన్నాందున పదికోట్ల రుపాయల నిధులతో బస్‌డిపో పునర్మిణం చేసి ఏజెన్సి ప్రాంతంలో గిరిజనుల, దళితుల, బహుజనులకు రవాణ సౌకర్యం కల్పించి వారి అభివృద్దికి తోడ్పడాలని తెలిపారు.

బాలికలు జీవితంలో ఉన్నతమైనస్థానంలో ఉండాలి

-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ప్రతీ అమ్మాయి బాగా చదువుకొని జీవితంలో ఉన్నతమైన స్థానంలో స్థిరపడాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అన్నారు. ఈనెల 11న అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు దసరా సెలవులు ఉండడంతో మంగళవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్‌హాల్‌లో జిల్లా మహిళా, శిశు వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. అదనపు కలెక్టర్‌లు పింకేష్‌కుమార్, రోహిత్‌సింగ్‌లతో కలిసి కలెక్టర్ పాల్గొని ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మహిళల సంక్షేమం, బాలికల కోసం ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలకు, పిల్లలకు సమయానికి పౌష్టికాహారం, ప్రీ ప్రైమరీ విద్యను అందిస్తున్నామని, అలాగే వైద్య శాఖ ద్వారా జిల్లాలోని మహిళలకు, పిల్లలకు మెరుగైన వైద్యం అందిస్తూ మహిలలు, పిల్లలు పూర్తి ఆరోగ్యవంతులుగా ఉండేలా వైద్యశాఖ సిబ్బంది కృషిచేస్తున్నారన్నారు. జిల్లాలో అనీమియా బాధితులు లేకుండా తగు చర్యలు చేపట్టామన్నారు. మహిళలు ఎదుర్కొనే సమస్యలకు సఖీ సెంటర్ ద్వారా న్యాయపరమైన చేయూత ఇస్తున్నామని అలాగే మహిళా పోలీసుల ద్వారా మహిళల రక్షణ మీద స్పెషల్ ఫోకస్‌పెడుతున్నామన్నారు. జిల్లాలోని విద్యార్థులలో 70శాతం మంది బాలికలే ఉన్నారని, ఏ పోటీల్లో చూసిన టాప్ 10లో బాలికలదే పై చేయిగా ఉంటుందన్నారు. మన జిల్లాలో క్రీడా పోటీలు, కల్చరల్ పోటీలు ఇలా ఏ పోటీలు నిర్వహించిన బాలికలే ఎక్కువమంది ముందుకు రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ పోటీతత్వం ఎప్పటికీ ఇలాగే కొనసాగాలని, ఇంటర్, డిగ్రీతో చదువును ఆపేయకుండా పోటీపరీక్షలలో కూడా బాలికలు తమ ప్రతిభను చూపెట్టి జీవితంలో మంచి ఉన్నతస్థానంలోసెటిల్ అవ్వాలన్నారు. చదువు తరువాత పెళ్లిచేసుకొని ఇంటికి పరిమితం కాకుండా మీలో ఉన్న ప్రతిభను బయటపెట్టి ఎవరిమీద ఆధారపడకుండా జీవితంలో మంచి స్థాయిలో స్థిరపడాలన్నారు. విద్యార్థులే కాక జిల్లాలోని వివిధ శాఖల్లో కూడా మహిళా ఉద్యోగులు ఎక్కువగా ఉండడం గమనార్హం అన్నారు. అనంతరం బేటీ బచావో బేటీ పడావో పోస్టర్‌ను కలెక్టర్, అదనపు కలెక్టర్‌లు ఆవిష్కరించారు. ఈసందర్భంగా కేజీబీవీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈకార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఫ్లోరెన్స్, డీఆర్డఈవో పీడీ వసంత, అంగన్‌వాడీ టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

షెడ్యూల్ కులాల అభ్యున్నతికి నిరంతర కృషి

జనగామ టౌన్, అక్టోబరు 22 ప్రభాతవార్త :

షెడ్యూల్ కులాల అభ్యున్నతికి నిరంతరం కృషిచేస్తామని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు. మంగళవారం సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్‌హాల్‌లో జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ సంబంధిత పోలీస్, రెవెన్యూ అధికారులతో కమిటీ సభ్యులతో జిల్లాస్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. డీసీపీ రాజమహేంద్రనాయక్‌తో జిల్లా కలెక్టర్ పాల్గొని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారం, అంబేద్కర్ భవనం, ఎస్సీ,ఎస్టీ వసతిగృహాలు, స్టడీ సర్కిల్ భవనంల ఏర్పాటు మొదలగు అంశాల మీద సమగ్రంగా సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తమ పరిధిలో ఆర్థికసాయం అందించే కేసులు పెండింగ్‌లో లేవన్నారు. కోర్టు పరిధిలో ఉన్న కేసులు త్వరగా పరిష్కారం అయ్యేవిధంగా కృషిచేస్తున్నామన్నారు. వసతి గృహాల విద్యార్థులందరూ ఒకేచోట విద్యను అభ్యసించే విధంగా స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ పరిధిలో 25ఎకరాలలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. అంబేద్కర్ భవనం స్టడీ సర్కిల్ భవనం నిర్మాణాలకు ప్రభుత్వం నుంచి ప్రతిపాదనలు అందగానే తగిన భూమిని కేటాయిస్తామన్నారు. ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి కొత్త బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ అనుమతుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలను పంపిస్తామన్నారు. డీసీపీ రాజమహేంద్రనాయక్ మాట్లాడుతూ తమ పరిధిలో ఉన్న ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామన్నారు. సమావేశంలో డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి విక్రమ్, ఏసీపీలు, విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల, మహదేవపూర్ ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసూతి వైద్యుల నియమకానికి చర్యలు చేపట్టాలి

-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

చిట్యాల, మహదేవపూర్ ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసూతి వైద్యులు నియామకానికి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా వైద్యాధికారి, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు, టిజి ఎంఎస్ఐడిసి, వైద్యులతో సిబ్బంది ఖాళీలు, ఆరోగ్య ఉప కేంద్రాలు నిర్మాణానికి అనువైన స్థలం కేటాయింపు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలు, సౌకర్యాలు కల్పన, ఖాళీ పోస్టులు నియామకానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరన మాట్లాడుతూ మొత్తం వైద్య సిబ్బంది, అందుబాటులో ఉన్న సిబ్బంది, పోస్టులు ఖాళీలపై జిల్లా వైద్యాధికారి, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు సంయుక్త నివేదికలు అందజేయాలని పేర్కొన్నారు. సమీక్షలో ఆరోగ్య ఉప కేంద్రాల నిర్మాణ పనుల పురోగతిని తెలుసుకున్న కలెక్టరన త్వరితగతిన ప్రక్రియ పూర్తిచేసేలా కృషి చేయాలని ఆదేశించారు. ఆరోగ్య ఉప కేంద్రాల నిర్మాణానికి అనుకూలమైన భూమి కేటాయించాలని సూచించారు. పలు మండలాల్లో ఉన్న ఉప ఆరోగ్య కేంద్రాలు తగిన సదుపాయాల లేమితో ఉండటాన్ని పరిగణలోకి తీసుకొని, ఆయా కేంద్రాలకు తక్షణమే అవసరమైన వైద్య సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా డ్యూటీ రోస్టర్ నిర్వహిస్తున్నారో లేదో రెగ్యులర్‌గా సమీక్షించే కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించారు. సౌకర్యాలు కల్పనకు అవసరమైన నిధులు మంజూరుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ నిధుల ద్వారా ఉప కేంద్రాలలో అన్ని విధాలా మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని తద్వారా జిల్లాలో ఆరోగ్య సేవలను మరింత మెరుగుపరచాలని కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు.

భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి

-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

దేవాదుల ప్రాజెక్టు భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అన్నారు. దేవాదుల ప్రాజెక్టు భూసేకరణ మీద రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో మంగళవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్‌హాల్‌లో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యుద్ద ప్రాతిపదికన దేవాదుల భూసేకరణ ప్రక్రియ పూర్తి అవ్వాలన్నారు. భూసేకరణ ప్రక్రియలో భాగంగా సంబంధిత వారికి నోటీసులను త్వరగా ఇవ్వాలని రెవెన్యూ అధికారులకు కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ అధికారులు, ఇరిగేషన్ సంబంధిత అధికారులు, సర్వేయర్లు కోఆర్డినేట్ చేసుకొని జాయింట్ ఇన్స్పెక్షన్ చేసి భూ సేకరణ పనులు త్వరగా అయ్యేలా పనిచేయాలన్నారు. అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, కలెక్టరేట్ ఏవో మన్సూరి, జనగామ ఆర్డిఓ కొమురయ్య, ఇరిగేషన్ ఎస్ఈ సుధీర్, ఈఈ, డీఈలు, ఏఈలు, రెవెన్యూకు సంబంధించి ఆయా మండలాల తహసీల్దార్‌లు పాల్గొన్నారు.

గప్ చుప్‌గా గుట్కాదందా

-బయ్యారంలో నయా సిండికేట్ వ్యాపారం

-బస్తాలకొద్ది గుట్కాపాకెట్‌ల రవాణా

బయ్యారం,అక్టోబర్22,ప్రభాతవార్త:

గుట్కాదందా గుట్టుచప్పుడు కాకుండా సాగుతోంది. పల్లె నుండి పట్నం దాకా ఎక్కడ పడితే అక్కడ జోరుగా వ్యాపారం సాగుతుంది. టాస్క్‌ఫోర్స్ అధికారులు దాడులు చేస్తున్నా అమ్మకాలు మాత్రం ఆగడంలేదు. తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు గడిస్తున్న అక్రమార్కుల వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతుంది. ఇళ్లలోనే గోదాములుగా ఎంచుకొని గుట్కామాఫియా చెలరేగిపోతుంది. గ్రామాలు, తండాల్లోని బడ్డికోట్లు, కిరాణ దుకాణాలు, పాన్‌షాపుల్లో ఇవే దర్శనమిస్తున్నాయి. లక్షలాది రూపాయల వ్యాపారం చాపకింద నీరులా సాగుతుంది. లాభార్జనే ధ్యేయంగా అక్రమార్కులు యదేచ్ఛగా గుట్కాను విక్రయిస్తూ యువతను మత్తులో ముంచెత్తుతున్నారు. మార్కెట్‌లో గుట్కాప్రియులు ఎక్కువగా ఉండటంతో గుట్కాలకు భారీగా డిమాండ్ పెరుగుతుంది. బయ్యారంలో అక్రమ వ్యాపారులు సిండికేట్ అయి క్యాష్ చేసుకుంటున్నారు. గతంలో రెండు రూపాయలకు దొరికే ప్యాకెట్‌లు ఇప్పుడు ఇప్పుడు 15నుండి 20దాకా అమ్ముతున్నారన్నారు. గుట్కా వ్యాపారం వెనుక అనేక మందికి మామూళ్లు ముట్టచెబుతున్నారనే చర్చ జరుగుతుంది. గుట్కా జోలికి వెళితే ప్రాణం గుటుక్కు మనేది ఖాయమని వైద్యులు హెచ్చరిస్తున్నా గుట్కాప్రియులు వాటి కోసం పరితపిస్తున్నారు.

-జిల్లా సరిహద్దు అక్రమాలకు అడ్డా...

ఖమ్మం, మహబూబాబాద్ జిల్లా కేంద్రాలకు సరిహద్దు మండలం బయ్యారం కావడంతో సరుకు నిల్వలకు అణువుగా ఉండడం అక్రమార్కులకు వరంగా మారింది. బెల్లం, గుట్కా ఏ నిషేధిత పదార్థాల క్రయవిక్రయాలు ఆ ప్రాంతంలో ఎక్కువగా జరుగుతుంటాయి. గుట్కాలు జిల్లా కేంద్రాల నుండి నేరుగా మండలానికి చేరుతున్నాయి. ప్రజల ఆరోగ్యం పట్టించుకునే నాధుడే కరువయ్యారు.

భద్రతా ప్రమాణాలు పాటిస్తూ బాణాసంచా వ్యాపారం నిర్వహించుకోవాలి

అనుమతులు లేకుండా వ్యాపారం చేసే వారిపై చట్టరీత్యా చర్యలు

వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝూ

పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, అక్టోబర్ 22, ప్రభాతవార్త

వరంగల్ కమిషనరేట్ పరిధిలో భద్రతా ప్రమాణాలు పాటించాలని బాణాసంచా విక్రయదారులకు పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝూ సూచించారు. దీపావళి పండుగ సమీపిస్తున్న వేళ కమిషనరేట్ పరిధిలోని బాణాసంచా విక్రయదారులతో వరంగల్ పోలీసు కమిషనర్ మంగళవారం కమిషనరేట్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. అగ్నిమాపక, పోలీసు అధికారులు పాల్గొన్న ఈ సమావేశంలో పోలీసు కమిషనర్ మాట్లాడుతూ బాణాసంచా విక్రయాలు జరిపే వారు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాల్సి ఉంటుందని, అనుమతుల కోసం వ్యాపారస్తులు ముందుగా తప్పని సరిగా అగ్నిమాపక విభాగం అధికారుల నుంచి ఎన్ఓసి పొందాల్సి ఉంటుందని తెలిపారు. అలాగే వ్యాపారస్తులు స్థల యజమాని నుంచి అనుమతి పత్రాన్ని పొందాలని, ప్రభుత్వ స్థలాల్లో అయితే సంబంధిత ప్రభుత్వ అధికారుల అనుమతి కావాలని, పక్కా భవనాల్లో వ్యాపారం నిర్వహించుకునే వారు ముందుగా భవన ఇరుపక్కల ఇంటి యజమానుల అనుమతితో పాటు భవన బ్లూ ప్రింట్ 800 రూపాయల ప్రభుత్వ బ్యాంక్ చలానాతో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ముఖ్యంగా విక్రయదారులు తప్పనిసరిగా విక్రయాలు జరిపే ప్రదేశంలో అగ్ని ప్రమాద నివారణకు వినియోగించే ఇసుక, నీరు, ఇతర అగ్ని ప్రమాద నిరోధక సాధనాలు అందుబాటులో ఉంచుకోవాలని, వీలైనంత వరకు వ్యాపారులు ఇరుకైన ప్రదేశాల్లో కాకుండా విశాలమైన ప్రదేశాల్లో నిర్వహించుకోవాలని గత అనుభవాలు దృష్టిలో ఉంచుకుని వ్యాపారస్తులు అప్రమత్తంగా ఉండడమే పోలీసుల ప్రధాన లక్ష్యమని కమిషనర్ తెలిపారు. ప్రధానంగా ఎలాంటి అనుమతులు లేకుండా బాణాసంచా వ్యాపారం చేసే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. అంతేకాకుండా అనుమతులు లేకుండా వ్యాపారం నిర్వహించే వారిని కట్టడి చేసేందుకు టాస్క్‌ఫోర్సు పోలీసు ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తారని తెలిపారు. ఎవరైనా అనుమతులు లేకుండా బాణాసంచా వ్యాపారం నిర్వహిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని పోలీసు కమిషనర్ సూచించారు. ప్రజలు దీపావళి జరపుకునే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా బాణాసంచా కాల్చే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, పెద్దలు పిల్లల వద్ద ఉండాలని, తగు జాగ్రత్తలు పాటిస్తూ ఆనోందోత్సవాల మధ్య జరుపుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా, జిల్లా అగ్నిమాపక అధికారి శ్రీధర్ రెడ్డి, అదనపు డిసిపి రవి, ఎసిపిలు, ఇన్స్‌పెక్టర్లు, వ్యాపారస్తులు పాల్గొన్నారు.

ప్రమాణాలు పాటిస్తేనే అనుమతుల మంజూరు

బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్వినీ తానాజీ వాకడే

ఆక్యుపెన్సీ భవన అనుమతుల మంజూరు కోసం పరిశీలన

పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, అక్టోబర్ 22, ప్రభాతవార్త

భవన నిర్మాణాల కోసం నిర్దేశిత ప్రమాణాలు పాటిస్తేనే అనుమతులు మంజూరు చేస్తామని బల్దియా కమిషనర్ డా.అశ్వినీ తానాజీ వాకడే అన్నారు. అక్యుపెన్సీ సర్టిఫికెట్లు, భవన నిర్మాణాల అనుమతుల కోసం

పలువురు దరఖాస్తు చేసిన నేపథ్యంలో వాటికి అనుమతులు మంజూరు కోసం కమిషనర్ మంగళవారం నగర పరిధిలోని పలు ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా నగర పరిధిలోని ఎక్సైజ్ కాలనీ, వడ్డెపల్లి, మడికొండ, ఎల్బీనగర్, దేశాయిపేట ప్రాంతాల్లో నిర్మాణాల కోసం నమోదు చేసిన కొలతల వివరాలు క్షేత్రస్థాయిలో కొలతలు వేసి కమిషనర్ పరిశీలించి నిర్ధారణ జరిపారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ సరైన ధ్రువ పత్రాలు నమోదు చేసి నిబంధనలు పాటిస్తూ క్షేత్రస్థాయిలో కొలతలతో సరిపోతేనే అనుమతులు జారీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి సిటి ప్లానర్ రవీందర్ రాడేకర్, సిఎంహెచ్ఓ డా.రాజారెడ్డి, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, ఎసిపి ఎర్షాద్, శానిటరీ ఇన్స్‌పెక్టర్ ధరమ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

అనుమతులు లేని అక్రమ నిర్మాణాలు

ఇరుకైన వీధుల్లో ఆగని భవన నిర్మాణాలు

టిఎస్‌బిపాస్ చట్టాన్ని లెక్క చేయని యజమానులు

పర్యవేక్షణకు నో అంటున్న టౌన్ ప్లానింగ్ అధికారులు

యాజమానులకు సహకరిస్తున్న రాజకీయ నాయకులు

అక్రమ నిర్మాణాలతో బల్దియా ఆదాయానికి భారీగండి

పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, అక్టోబర్ 22, ప్రభాతవార్త

గ్రేటర్ వరంగల్ నగరంలో 12, 13, 22, 25, 27, 28 డివిజన్ల పరిధిలో యథేచ్ఛగా భవనాలపై పేకమేడల్లా అంతస్తులు అక్రమంగా నిర్మించి టిఎస్‌బిపాస్ నియమ నిబంధనలు పాటించకుండా యాజమానులు ప్రధాన రహదారుల ఇరువైపులనే కాకుండా ఇరుకైన వీధుల్లో అభివృద్ధికి ఆటంకం కలిగే విధంగా ఎటువంటి సెట్‌బ్యాక్ లేకుండా బడా భవనాలను నిర్మిస్తున్నారు. యజమానులు నిర్మించే కట్టడాలపై టౌన్ ప్లానింగ్ అధికారుల పర్యవేక్షణ లోపంతో పాటు స్థానిక రాజకీయ నేతల అండదండలు పుష్కలంగా ఉన్నాయని దీంతో యజమానులు అడ్డు, అదుపు లేకుండా ప్రధాన రహదారిపైనే కాకుండా పట్టుమని 10 ఫీట్లు లేని జామత్కాన రోడ్డు.. పాత కూరగాయల మార్కెట్ రోడ్డు డాల్ఫిన్ గల్లీ వీధులను కూడా వదిలి పెట్టడకుండా యథేచ్ఛగా భారీ భవనాలను నిర్మిస్తున్నారని విమర్శలు ఉన్నాయి.

భవిష్యత్‌లో స్మార్టు సిటీ చట్టం ప్రకారం 30 ఫీట్ల సిసి రోడ్లు నిర్మించాలంటే కట్టిన భవనాలు కూల్చుతారా, లేదా అభివృద్ధిని పక్కన పెట్టేస్తారా అని స్థానికంగా అనేక సందేహాలతో పాటు ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. నగరంలో దేశాయిపేట, 13వ డివిజన్‌లోని ఏకశిలా నగర్, నవయుగ కాలనీ, ఎల్బీనగర్, శ్రీనివాస కాలనీతో పాటు పోచమ్మ మైదాన్ సమీపంలోని వాసవి కాలనీ, కొత్తవాడ భవన యాజమానులు అనుమతులు ఒకలా, నిర్మాణాలు మరోలా చేపడుతూ జీప్లస్ టుకు అనుమతులు తీసుకుని 3,4 అంతస్తులు పూర్తి చేసి ఆపై పెంట్‌హౌస్ కూడా నిర్మించడంతో పాటు కొన్ని ప్రాంతాల్లో 5 అంతస్తుల భవనాలు నిర్మిస్తున్నారు. యజమానులు, సిబ్బంది వ్యవహారం ఎలా ఉందంటే సొమ్మొకరిది, సోకు ఒకరిది అన్నట్టుగా రాసిన వారిపై అభియోగాలు మోపుతూ అధికార పార్టీ నాయకుల పేర్లను చెబుతూ చరవాణిలో సంప్రదింపులు జరుపుతున్నారు. దీనికి టౌన్‌ప్లానింగ్ అధికారి లేకపోవడం ఇన్‌ఛార్జి అధికారి పర్యవేక్షించకపోవడమే కారణమని తెలుస్తోంది.

అంతేకాకుండా ప్రస్తుతం టౌన్‌ప్లానింగ్ అధికారులు, సిబ్బంది, ఎల్ఆర్ఎస్ పర్యవేక్షణలో నిమగ్నమయ్యారు. దీంతో టౌన్‌ప్లానింగ్ సిబ్బంది ఇష్టారాజ్యంగా మారిందనే ఆరోపణలు వస్తున్నాయి. అక్రమ నిర్మాణాలపై బల్దియాలో ఫిర్యాదులు అందించిన సంబంధిత అధికారులు, సిబ్బంది స్పందించడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు.

28వ డివిజన్ పరిధిలో అక్రమ కట్టడాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. ఎటువంటి అనుమతులు లేకుండా పరిమితికి మించి అంతస్తులో భవన నిర్మాణాలు చేపడుతున్నారు. స్థానిక నాయకులకు, సంబంధిత అధికారులకు ముడుపులు ముట్టజెప్పడంతో పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా బల్దియా కమిషనర్ ఇన్‌ఛార్జి సిపి రవీందర్ రడేకర్ స్పందించి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

మద్యం సేవించి వాహనాలు నడిపితే శిక్ష తప్పదు

మద్యం సేవించి వాహనం నడిపిన వారికి శిక్ష విధించిన కోర్టు

వరంగల్ ట్రాఫిక్ ఎసిపి టి.సత్యనారాయణ

పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, అక్టోబర్ 22, ప్రభాతవార్త

వరంగల్ పోలీసు కమిషనరేట్ ఆదేశాల మేరకు వరంగల్ ట్రాఫిక్ డివిజన్ 3 పోలీసుస్టేషన్ల పరిధిలోని 107 మంది మందుబాబులు మద్యంసేవించి వాహనాలు నడిపిన వారిని కోర్టులో మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా 100 మందికి రూ.1,42,400 జరిమానా విధించడంతో పాటు మరో ఏడుగురికి రెండు రోజులు సమాజ సేవ చేయాల్సిందిగా కోర్టు తీర్పునిచ్చింది. పుట్టశ్రీను, రేవోజు శ్రీనివాస్, మున్నా ఆలం, జల్లి యాకూబ్, మట్టుపల్లి శివ, కుమ్మరి శ్రీకాంత్, అన్నారపు కిషన్‌లు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా వరంగల్ ట్రాఫిక్ డివిజన్ పరిధిలో ట్రాఫిక్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో వాహనదారులను పరీక్షించగా వాహనదారులు పెద్దస్థాయిలో మద్యం సేవించినట్టుగా నిర్ధారణ కావడంతో సదరు మద్యం సేవించిన వాహనదారులను మంగళవారం రెండో తరగతి కోర్టు న్యాయమూర్తి ఎదుట మూడు పిఎస్‌ల పరిధిలోని కోర్టు కానిస్టేబుళ్లు హాజరు పరిచారు. కాగా సదరు వాహనదారులు సేవించిన మద్యం మోతాదును పరిశీలించిన రెండో తరగతి న్యాయమూర్తి కె.విద్యాసాగర్ మద్యం సేవించి వాహనం నడపడాన్ని నేరంగా పరిగణిస్తూ సదరు వాహనదారులను రెండురోజులు సమాజ సేవ చేయాల్సిందిగా తీర్పునిచ్చారు. ఈ తీర్పును సరించి స్థానిక కాజీపేట సర్కిల్ మున్సిపల్ కమిషనర్, స్థానిక హన్మకొండ మున్సిపల్ కమిషనర్ ఎదుట హాజరు పరిచారు. అంతేకాకుండా లైసెన్సు లేకుండా వాహనం నడిపిన 14 మందికి రూ.12,000 జరిమానా విధించినట్టు డివిజన్ వరంగల్ అసిస్టెంట్ కమిషనర్ ఆప్ పోలీసు ట్రాఫిక్ టి.సత్యనారాయణ తెలిపారు.

ఉమ్మడి వరంగల్‌జిల్లాకు ఎంపికైన గిరిజన ఆశ్రమ విద్యార్థులు

జనగామ టౌన్, అక్టోబరు 22 ప్రభాతవార్త :

ఈనెల 18, 19వ తేదీలలో 68వ స్కూల్ గర్ల్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జనగామ జిల్లాస్థాయిలో స్టేడియంలో జరిగిన పోటీలలో అండర్ 17, అండర్ 14విభాగంలో ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల బాలుర జనగామ విద్యార్థులు అత్యంత ప్రతిభను కనబరిచి అండర్ 17వాలీబాల్ పోటీలో 10వ తరగతికి చెందిన జె.వెంకన్న, జి.వినోద్ ప్రథమ స్థానం సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. అండర్ 14వాలీబాల్ విభాగంలో 9వ తరగతికి చెందిన జె.తరుణ్, బి.హుస్సేన్, బి.కిరణ్, 7వ తరగతికి చెందిన జి.గౌతమ్ ప్రథమస్థానం సాధించారు. అదేవిధంగా 9వ తరగతికి చెందిన బి.ప్రనవీన్, వి.రాజశేఖర్ జనగామ జిల్లాస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి ఉమ్మడి వరంగల్ జిల్లాస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె.లచ్చిరాం తెలిపారు. విద్యార్థులను జిల్లాస్థాయికి, రాష్ట్రస్థాయికి ఎంపికయ్యే విధంగా క్రీడలలో తీర్చిదిద్దిన వ్యాయామ ఉపాధ్యాయులు జె.ఉపేందర్‌ను అభినందించారు. పాఠశాల స్టాఫ్ సెక్రటరీ బి.వాసు, ఉపాధ్యాయులు రతన్‌సింగ్, జయరాం, రాములు, రాజయ్య, సరోజన, స్వరూప, సారయ్య, పరమేశ్వర్, శత్రు, వీరన్న, హరిచంద్ విజయం సాధించిన విద్యార్థులను, వ్యాయామ ఉపాధ్యాయుడు ఉపేందర్‌ను ఈసందర్భంగా అభినందించారు.

తిరుమల్‌రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్సీ పోచంపల్లి

రఘునాథపల్లి, అక్టోబరు 22 ప్రభాతవార్త :

రఘునాథపల్లి మండలం రామన్నగూడెంలో ఇటీవల స్వర్గస్తురాలైన జనగామ జిల్లా బీఆర్ఎస్వీ కోఆర్డినేటర్ రావుల తిరుమలరెడ్డి నానమ్మ రావుల నర్సమ్మ దశదిన కర్మ సందర్భంగా మంగళవారం జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యతో కలిసి హాజరయ్యారు. ఈసందర్భంగా నర్సమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం తిరుమలరెడ్డిని పరామర్శించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ వాసుదేవరెడ్డి, రెడ్కో మాజీ చైర్మన్ సతీష్‌రెడ్డి, మల్లిగారి రాజు తదితరులు పాల్గొన్నారు.

బెల్టుషాపులపై ఎస్‌టీఫ తనిఖీలు

బచ్చన్నపేట, అక్టోబరు 22 ప్రభాతవార్త :

బచ్చన్నపేట మండలంలోని వలు గ్రామాల్లోనూ ఎస్‌టీఎఫ్ ఆధ్వర్యంలోను బెల్టుషాపులపై తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్‌టీఎఫ్ అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతి గల షాపుల నుంచి గ్రామాల్లోని బెల్టుషాపులకు ఫుల్‌బాటిళ్లు, ఆఫ్ బాటిళ్లు ఇవ్వకూడదన్నారు. బెల్టుషాపులకు కేవలం క్వార్టర్లు మానరతమే ఇవ్వాలని, ఫుల్, ఆఫ్ ఇవ్వడంతో కల్తీచేసి విక్రయాలు చేస్తారని అన్నారు. పైగా ఫుల్‌బాటిల్‌పై 80నుంచి 100వరకు మందుబాబుల నుంచి అక్రమంగా సంపాదించుతారని అన్నారు. ఇలాంటి అక్రమంగా సంపాదించకుండా హెచ్చరిస్తూ రెవెన్యూ అధికారుల ఎదుట పలుగ్రామాల బెల్టుషాపుల విక్రయదారులను బైండోవర్ చేశారు. ఈకార్యక్రమంలో ఎస్‌టీఎఫ్, ఎస్సీఏ బృందం పలువురు పాల్గొన్నారు.

కొమ్మూరి వెంటే నడుస్తా

- డీసీసీ కార్యదర్శి చిర్ర హనుమంత్‌రెడ్డి

జనగామ టౌన్, అక్టోబరు 22 ప్రభాతవార్త :

జనగామ నియోజకవర్గ అభివృద్ధి అనేది డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డితోనే సాధ్యమని, ఆయన నాయకత్వంలోనే పనిచేస్తానని డీసీసీ కార్యదర్శి చిర్ర హనుమంత్‌రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం డీసీసీ కార్యదర్శి చిర్ర హనుమంత్‌రెడ్డి ఆయన సతీమణి మల్లికాంబతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిపై కొందరి ప్రోద్బలం వల్లే అసత్య ఆరోపణలు చేసినట్లు, చేసిన అనుచిత వ్యాఖ్యలను ఆయన ఈసందర్భంగా వెనక్కి తీసుకున్నట్లు తెలిపారు. జనగామలో కొందరు నాయకులు గ్రూపులుగా ఏర్పడి కాంగ్రెస్‌ను, కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిని భ్రష్టు పట్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. అందులో భాగంగా తనను బలిపశువును చేసి కొమ్మూరిపై అసత్య ఆరోపణలు చేయించారన్నారు. తన భూవివాదంలో డీసీసీ అధ్యక్షుడికి ఎలాంటి సంబంధం లేకున్నా ఆయనను వివాదంలో లాగడం బాధేసిందని తెలిపారు. 2013నుంచి తాను కొమ్మూరికి సన్నిహితుడికి ఉంటున్నానని, అందుకే ఆయన వ్యతిరేక వర్గం తనను టార్గెట్ చేసి కొమ్మూరికి దూరం చేసిందని ఈసందర్భంగా వాపోయారు. తాను మనస్ఫూర్తిగా కొమ్మూరిప్రతాప్‌రెడ్డికి క్షమాపణలు చెబుతున్నానని, ఇకనుంచి ఆయన నాయకత్వంలోనే తాను పనిచేస్తానని, త్వరలోనే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిని ప్రత్యక్షంగా కలిసి జరిగిన విషయాలు వెల్లడిస్తానని తెలియచేశారు.

ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే గిట్టుబాటు ధర

బచ్చన్నపేట, అక్టోబరు 22 ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని గిట్టుబాటు ధర వస్తుందని ఏపీఎం నాగేశ్వరరావు, బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల బాల్‌రెడ్డి కోరారు. మంగళవారం మండలంలోని చిన్నరామన్‌చర్లలో ఐకేపీ కొనుగోలు కేంద్రాన్ని గ్రామనాయకులు, మహిళా సంఘాలతో కలిసి ప్రారంభించారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటను ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించాలని ప్రభుత్వ మద్దతు ధర పొందాలని సూచించారు. ఈకార్యక్రమంలో సీసీ విజయలక్ష్మి, మాజీ సర్పంచ్ పిన్నింటి కావ్యశ్రీరెడ్డి, బావురెడ్డి, రైతునాయకులు పిన్నింటి నారాయణరెడ్డి, జోగిరెడ్డి, మంత్రి ఐలుమల్లయ్య, కనకసేనారెడ్డి, వీఏఓ మంగ, భాగ్య, వీవోఏలు లక్ష్మి, మంజుల పలువురు రైతులు పాల్గొన్నారు.

మానవత్వాన్ని చాటుకున్న బమ్మెర యువత

పాలకుర్తి, అక్టోబరు 22 ప్రభాతవార్త :

మండలంలోని బొమ్మెర గ్రామంలో వంగాల శివ అనే యువకుడు గత పదిరోజుల క్రితం అనారోగ్యానికి గురై మరణించాడు. యుక్త వయసులో ఉన్న కుమారుడి మరణంతో కడుపేదరికంలో ఉన్న వారిని ఆదుకోవాలనే సంకల్పంతో శివ స్నేహితులు క్రికెట్ టీం అంతా కూడా ఏకమై రూ.12వేలు ఆర్థికసాయంతోపాటు 50కేజీల బియ్యంను మృతుడి కుటుంబానికి అందచేశారు. ఈకార్యక్రమంలో మారం రవికుమార్, రాపాక శ్రీకాంత్, పెంతల అనిల్‌కుమార్, మేడిద ప్రశాంత్ మాడరాజు భాస్కర్, అశోక్, నరేష్, శోభన్, గణేష్, సోమేశ్ తదితరులు పాల్గొన్నారు.

జనగామ వార్త
జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పుల,తరిగొప్పుల, లింగాలఘణపురం

నల్లబ్యాడ్జీలతో ఉపాధ్యాయ సంఘం నిరసన

తరిగొప్పుల, అక్టోబరు 22 ప్రభాతవార్త :

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మండల శాఖ అధ్యక్షుడు గునిగంటి యాదగిరి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ సమస్యలపై దశల వారీ ఉద్యమంలో భాగంగా రాష్ట్ర శాఖ పిలుపుమేరకు మండలంలోని పాఠశాలల్లో మంగళవారం నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ ఇంతవరకు రావాల్సిన 5డీఏలు, పీఆరీసీ ప్రకటన పెండింగ్ బిల్లుల విడుదల, జీపీఎఫ్ బిల్లుల విడుదల, 317బాధితుల పరిష్కారంకోసం ఉద్యమం ప్రారంభమైందని, అదేవిధంగా ఈనెల 28న తహసీల్దార్‌కు వినతిపత్రం, నవంబరు 5న జిల్లాకేంద్రాలలో కలెక్టరేట్ల వద్ద ధర్నా, నవంబరు 23న చలో ఇందిరాపార్కు కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని, కొత్త ప్రభుత్వం రావడంతో ఉపాధ్యాయుల సమస్యలను తీరుతాయని కొండంత ఆశతో ఎదురుచూస్తున్న ఉపాధ్యాయుల ఆశలపై నీళ్లు చల్లే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందని, ప్రభుత్వం మొండి వైఖరిని మానుకొని ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని టీపీయుఎస్ డిమాండ్ చేస్తుందన్నారు. కార్యక్రమంలో టీపీయుఎస్ మండల కార్యదర్శి దొంతుల శ్రీనివాస్, బోడగమ్ సిద్దారెడ్డి, బత్తుల నరేందర్, శాగకుమారస్వామి, ఎ.సుజాత, మంజుల తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి నుంచి ఆర్థికసాయం

చిల్పూరు, అక్టోబరు 22 ప్రభాతవార్త :

చిల్పూరు మండలం మల్కాపురం గ్రామానికిచెందిన చిలక పోషయ్యకు సీఎం సహాయ నిధి ఉంచి రూ.20వేలను ఆర్థికసాయంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి అందచేశారు. మండలపార్టీ అధ్యక్షులు గడ్డమీది సురేష్, కాంగ్రెస్ నాయకులు పోలపెల్లి రంజిత్‌రెడ్డి పాల్గొన్నారు.

పాఠశాల బస్సుపై చర్యలకు ఆర్‌టీఓకు వినతి

జనగామ టౌన్, అక్టోబరు 22 ప్రభాతవార్త :

కొద్దిరోజుల క్రితం ఒక ప్రైవేటు పాఠశాల విద్యార్థి బస్సుకింద పడి మృతిచెందాడు. ఆ సంఘటన మరువక ముందే నిర్లక్ష్యంగా విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఆదర్శ హైస్కూల్ పాఠశాల బస్సు పై చర్యలు తీసుకోవాలని మంగళవారం ఆర్‌టీఓ అధికారికి వినతిపత్రం అందచేసినట్లు విద్యార్థి జేఏసీ చైర్మన్ పిట్టల సురేష్, టీజీవీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తుంగ కౌశిక్ తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆదర్శ హైస్కూల్ పాఠశాలకు సంబంధించిన బస్సులో పిల్లల సెక్యూరిటీ గార్డు లేకుండా ఓవర్ లోడుతో విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న పాఠశాలపట్ల చర్యలు తీసుకోవాలని ఆర్టీఓ అధికారికి వినతిపత్రం అందచేసినట్లు తెలిపారు.

యువత మాదక ద్రవ్యాలకి బానిస కాకుండా ఉండాలి

నర్సంపేట, అక్టోబర్ 22, ప్రభాతవార్త

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్‌వైకే-మై భారత్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాలపై కార్యశాల మాదక ద్రవ్యాల దుర్వినియోగం లేని సమాజ స్థాపన లక్ష్యంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల నర్సంపేట(అటానమస్)లో రసాయన శాస్త్ర విభాగం మరియు నెహ్రూ యువ కేంద్ర వరంగల్ సంయుక్త ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నియంత్రణపై కళాశాల సెమినార్ హాల్లో వర్క్ షాపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మల్లం నవీన్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా నార్కోటిక్స్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.రవీందర్, నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్ మరియు నర్సంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ డి.సురేష్‌లు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా నార్కోటిక్స్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రవీందర్

మాట్లాడుతూ యువతకి మాదక ద్రవ్యాలకి బానిస కాకుండా ఉండడానికి సూచనలు చేశారు. మరియు పిపిటి ప్రెజెంటేషన్‌తో యువతకి మాదకద్రవ్యాలు తీసుకుంటే యువత మరియు విద్యార్థుల జీవితంలో ఏలాంటి అనర్థాలు జరుగుతాయో వివరించారు. ముఖ్య ప్రసంగికులుగా విచ్చేసిన ప్రముఖ సైక్రియాటిస్టు డాక్టర్ భరత్ మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో యువత ఎక్కువగా గంజాయి మత్తులో పడి జీవితాలను పాడు చేసుకుంటున్నారని క్షణిక ఆనందం కోసం నిండు జీవితాన్ని బలి చేసుకోవద్దని ఒకసారి అలవాటైతే అది వ్యసనంగా మారుతుందని మత్తుకు బానిస కావద్దని యువతకు సూచించారు. ఈ కార్యక్రమంలో జాతీయ యువజన అవార్డు గ్రహీత డాక్టర్ ఆకులపల్లి మధు, అధ్యాపక బృందం డాక్టర్ కే సత్యనారాయణ, డా.భద్రు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రాంబాబు, డాక్టర్ ఎం సోమయ్య, డాక్టర్ బి సత్యనారాయణ, ఎస్ కమలాకర్, ఎం ఎం కే రహీముద్దీన్, పూర్ణచందర్, రజిత, రుద్రాణి, సంధ్య, మాధవి, భార్గవి, వీరన్న, రమేష్, రజీరు, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సమాచార సూచిక బోర్డు ఏర్పాటు చేయాలి

నల్లబెల్లి, అక్టోబర్ 22, ప్రభాతవార్త

నల్లబెల్లి మండల కేంద్రంలోని సమాచార సూచిక బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలని సమాచార హక్కు చట్టం నల్లబెల్లి మండల కార్యదర్శి కనకం ప్రశాంత్‌కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా మంగళవారం స్థానిక ప్రాథమిక వైద్యశాలను ఆయన సందర్శించారు. అనంతరం సిబ్బందిని వైద్యశాల సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో పొందుపురిచిన నిబంధనల ప్రకారం ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సంబంధిత శాఖ సమాచార సూచిక ఏర్పాటు చేయాల్సి ఉంది. మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్యశాలలో సమాచార సూచిక బోర్డు లేకపోవడం బాదాకరమని వెంటనే సంబంధజత ఉన్నతాధికారులు ప్రాథమిక వైద్యశాలలో సమాచార సూచిక బోర్డును ఏర్పాటుచేసి అందులో వైద్యశాలలో ఉన్న సౌకర్యాలు అధికారుల వివరాలను మండల ప్రజత కు తెలిసే విధంగా ప్రభుత్వంతో పాటు సంబంధిత ఉన్నతాధికారులను ఆయన కోరారు.

ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి పాటుపడాలి

నల్లబెల్లి, అక్టోబర్ 22, ప్రభాతవార్త

ప్రతి కార్యకర్త కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి పార్టీ బలో పేతానికి పాటుపడాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతి రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని మేడపల్లి గ్రామంలో గ్రామ సమన్వయ కమిటీ సమావేశం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వంగర వెంకన్న అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న తిరుపతిరెడ్డి మాట్లాడుతూ నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం గ్రామ సమన్వయ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. అనంతరం సమన్వయ కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆవుల ఐలయ్య, మహమ్మద్ అబ్దుల్, నడిగోట్టు సారయ్య, గందె శివకుమార్, అనంతగిరి ఏకాంబరంలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అన్నారు. ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, ఇస్తారు శేఖర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పురుషోత్తం సురేష్, పార్టీ మండల ఉపాధ్యక్షులు మాలోతు మోహన్, నాయకులు కాడబోయిన సదానందం, సట్ల ఎల్లగౌడ్, దుగ్యాల సంపత్ రావు, పోగుల కుమారస్వామి, పార్టీ ముఖ్య నాయకులు స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

నర్సంపేట, అక్టోబర్ 22, ప్రభాతవార్త

భారత ప్రధాని నరేంద్ర మోడీ విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రవేశపెట్టి చేతి వృత్తులు చేసుకునే వారికీ ఉపయోగంగా ఉండే విధంగా 18 బీసీ కులాలు ఈ స్కీమ్‌లో అర్హులుగా చేర్చడం జరిగింది. వారిని 6రోజులు శిక్షణ జమ్మికుంటలో ఇచ్చి శిక్షణలో రోజుకి 500చొప్పున ఇవ్వడం జరుగుతుంది. మరియు వారి వృత్తికి సంబంధించిన కిట్టు 15వేలు విలువ కలిగినది ఫ్రీగా ఇవ్వడంతో పాటుగా శిక్షణ పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు 3లక్షలు పెట్టుబడులకు ఇవ్వడం జరుగుతుందనీ మంగళవారం శిక్షణ పూర్తి చేసుకున్న వారితో నర్సంపేట బిజెపి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి కంబంపాటి ప్రతాప్ మాట్లాడటం జరిగింది. అదేవిధంగా నర్సంపేట నియోజకవర్గంలో ఉన్న 18 ఉప కులాల చేతి వృత్తుల వారు ఈ స్కీమ్‌ను ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కార్యదర్శి బాల్నే జగన్, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి పంజాల రాము, వళ్లజి నరేందర్, ముత్యాల సాంబయ్య, సామల ప్రవీణ్ పాల్గొన్నారు.

నర్సంపేటలో పారిశుద్ధ్య నిర్మూళన పనులు చేపట్టండి

నర్సంపేట, అక్టోబర్ 22, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణంలో ఎటు చూసిన చెత్త చెదారం కనిపిస్తుందని వెంటనే మున్సిపల్ అధికారులు సిబ్బంది పాలకవర్గం, పారిశుద్ధ్య నిర్మూళన వెంటనే చేవట్టే విధంగా చర్యలు తీసుకోవాలని పట్టణానికి చెందిన వినియోగదారుల మండలి కస్తూర్భా మహిళా మండలి సమన్వయ సమితి సభ్యులు మంగళవారం జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్లకు వినతిపత్రం అందించారు. పట్టణంలో పారిశుద్ధ్య లోపం కనిపిస్తుందని చెత్త కుప్పలు, అపరిశుభ్రత వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. అదేవిధంగా ప్రధాన అంతర్గత రహదారులు గ్యాస్‌పైప్ లైన్‌లతో విధ్వంసమై గుంతల మయంగా మారడంతో వర్షపు నీరు నిలిచి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. యాజమాన్యం లేకపోవడం వల్ల దోమల బెడద ఉందన్నారు. పట్టణాన్ని మొత్తం పరిశీలిస్తే మున్సిపల్ సేవలు ఏమాత్రం కనిపించడం లేదని ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు చేపట్టేందుకు ఆదేశాలు జారి చేయాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో పేరాల యుగేందర్, దామోదర్, మల్లారెడ్డి, సుధీర్, మార్త రవీందర్‌గౌడ్‌లు ఉన్నారు.

కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో తోటకూరి శ్రీలేఖ గౌడ్‌కు డాక్టరేట్

-శుభాకాంక్షలు తెలియజేసిన కుటుంబ సభ్యులు,గ్రామస్తులు

నర్సంపేట, అక్టోబర్ 22, ప్రభాతవార్త

అన్నామలై యూనివర్శిటీలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో తోటకూరి శ్రీలేఖ గౌడ్‌కు డాక్టరేట్‌ను అన్నామలై యూనివర్శిటీ అధికారులు 86వ స్నాతకోత్సవంలో తమిళనాడు గవర్నర్ సిహెచ్ రవి చేతులమీదుగా డాక్టరేట్ ప్రధానం చేశారు. వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ మండలం బొల్లికుంట గ్రామానికి చెందిన తోటకూరి శ్రీలేఖ గౌడ్ కాకతీయ యూనివర్శిటీలో ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగంలో పార్ట్ టైం అధ్యాపకురాలిగా పనిచేస్తున్న సొల్తి కిరణ్ గౌడ్ తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు అందించిన ప్రోత్సహంతో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో గైడ్ డాక్టర్ ఎస్ విజయభాను, అసోసియేట్ ప్రొఫెసర్ కో గైడ్ డాక్టర్ పొలాల నిరంజన్‌రెడ్డి, ప్రొఫెసర్ సిఎస్ సి కిట్స్ పర్యవేక్షణలో రియక్టివ్ బ్లూక్ చైన్ మోడల్ అండ్ క్రిస్టోగ్రాఫిక్ టెక్నిక్స్‌లు సెక్యూర్ ద క్లౌడ్ సిస్టం అనే అంశంపై పిహెచ్‌డి పూర్తి చేసి పరిశోధన గ్రంథంను సమర్పించారు. దీంతో ఆమెకు అన్నమలై యూనివర్శిటీ అధికారులు డాక్టరేట్ పట్టా తమిళనాడు గవర్నర్ సిహెచ్ రవి చేతులమీదుగా ప్రధానం చేశారు. బొల్లికుంటలోని వాగ్దేవి ఇంజనీరింగ్ కాలేజీలో ప్రస్తుతం ఆమె కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో అధ్యాపకురాలుగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా డాక్టరేట్‌ను అందుకున్న శ్రీలేఖ గౌడ్‌కు కుటుంబ సభ్యులు, వాగ్దేవి కాలేజీ యాజమాన్యం, తోటి అధ్యాపకులు, రీసెర్చ్ స్కాలర్స్, గ్రామస్తులు విద్యార్థులు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఉద్యోగి కుటుంబానికి ఆర్థిక సహాయం

చెన్నారావుపేట, అక్టోబర్ 22, ప్రభాతవార్త

అనారోగ్యంతో మృతి చెందిన ఉద్యోగి కుటుంబానికి తోటి ఉద్యోగులు అండగా నిలిచారు. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెల్త్ అసిస్టెంట్‌గా పనిచేసే సురేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ మేరకు అతని తోటి మిత్రులు చెన్నారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న లింగమూర్తి సురేందర్ సారియాతో పాటు మరో 70 మంది మిత్రులు అందరు కలిసి లక్ష రూపాయాలు పోగు చేశారు. అట్టి డబ్బులను హనుమకొండ డిఎం అండ్ హెచ్ఓ లలితా దేవి అడిషనల్ డిఎంహెచ్ఓ మదన్ మోహన్ రావు చేతుల మీదుగా వారి కుటుంబానికి అందించారు.

పోలీసుల ఆధ్వర్యంలో కళాజాత

నర్సంపేట, అక్టోబర్ 22, ప్రభాతవార్త

జాగృతి పోలీస్ కళా బృందం, వరంగల్ నగర పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఆధ్వర్యంలో పోలీస్ అమర వీరుల సంస్మరణ వారోత్సవాల ప్లాగ్‌డే సందర్భంగా మంగళవారం సాయంత్రము 5 గంటల నుండి సాయంత్రం 6.30 గంటల వరకు నర్సంపేట బస్టాండ్ ఆవరణలో అమర పోలీసులను స్మరించుకుంటూ పాటలు పాడుతూ స్లోగన్ ఇస్తు ప్రజలకి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నర్సంపేట సిఐ రమణమూర్తి, ఎస్సై అరుణ్, ఏఎస్సై, హెడ్ కానిస్టేబుల్ ఆఫీసర్స్, కానిస్టేబుల్ ఆఫీసర్స్ మరియు ప్రయాణికులు 250 మంది పాల్గొన్నారని నర్సంపేట ఎస్‌హెచ్ఓ తెలిపారు.

రాజకీయ జోక్యంతోనే సింగరేణిలో అవినీతి

నాలుగేండ్లుగా జరగని స్ట్రక్చర్ మీటింగ్‌లు
పరిష్కారంకు నోచుకోని కార్మిక సమస్యలు
ఈనెల 24ర దీపావళి బోనస్ చెల్లింపు

భూపాలపల్లి, అక్టోబర్22, ప్రభాతవార్త

రాజకీయ జోక్యంతోనే సింగరేణిలో అవినీతి పెరిగిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్‌కుమార్ అన్నారు. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కోమురయ్య భవన్‌లో బ్రాంచీ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సింగరేణిలో రాజకీయ జోక్యం పెరిగినందున గత నాలుగు సంవత్సరాలుగా స్ట్రక్చర్ మీటింగ్‌లు జరగనందున అనేక కార్మిక సమస్యలు పరిష్కారంకు నోచుకోవటం లేదన్నారు. కార్మికుల డిపెండెంట్ వయస్సు 35 నుండి 40 సంవత్సరాల వరకు పెంచటం జరిగిందని,

ఇప్పటి వరకు ఎటువంటి సర్క్యూలర్ జారీ చేయలేదన్నారు. 35 సంవత్సరాల వయస్సు కలిగిన పెండింగ్ ధరఖాస్తులు 400 ఉన్నాయని, మారుపేరుకు సంబందించిన సమస్యల విషయంలో స్ట్రక్చర్ మీటింగ్‌లో చర్చించటం జరుగుతుందని అన్నారు. 2021 నుండి స్ట్రక్చర్ మీటింగ్‌లు జరగలేదని, క్యాడర్ స్కీం పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తున్నామని, మైనింగ్ స్టాఫ్ కార్మికులకు డిపెండెంట్ ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు. సింగరేణిలో అవినీతి అధికారుల మూలంగా రాజకీయ జోక్యం పెరగటం వలన సింగరేణి మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ నాయకులు కార్మిక సంఘాలు అవినీతిని నిర్మూలించాల్సిన భాద్యత ఉందని అన్నారు. యాజమాన్యం వైఫల్యం వలన సింగరేణి మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని దుయ్యబట్టారు. కార్మికుల సొంతింటి కలను నెరవేర్చటం కోసం ప్రయత్నం సాగుతుందని అన్నారు. ఈనెల 24న సింగరేణి కార్మికులకు దీపావళి బోనస్ వారి ఖాతాల్లో వేయటం జరుగుతుందని వెల్లడించారు. ఈ సమావేశంలో బ్రాంచీ కార్యదర్శి మోటపలుకుల రమేష్, బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ మాతంగి రాంచందర్, ఆసీఫ్‌ఫాష తదితరులు పాల్గొన్నారు.

కార్మిక వర్గం చైతన్యంతో పోరాడి సింగరేణిని కాపాడుకోవాలి

భూపాలపల్లి, అక్టోబర్22, ప్రభాతవార్త

సింగరేణిలో కార్మిక వర్గం చైతన్యంతో పోరాడి సింగరేణి సంస్థను కాపాడుకోవాలని ఏఐసిసిటియు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కన్వీనర్ చంద్రగిరి శంకర్ అన్నారు. భూపాలపల్లి పట్టణంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయటంలో పాలకులు, ప్రభుత్వాలు పూర్తిగా విఫలం అయ్యారని ఆరోపించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలను చేపడతామని అన్నారు. సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో విజయం సాధించిన గుర్తింపు, ప్రాతినిద్య సంఘాలు కార్మికుల సమస్యలను పట్టించుకోవటంలో పూర్తిగా విఫలం చెందాయని దుయ్యబట్టారు. ప్రతికూల పరిస్థితులలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించటం లేదని, ప్రధానంగా ఆదాయపు పన్ను నుంచి ఇప్పటివరకు మినహాయింపు ఇవ్వటం లేదని అన్నారు. సీనియారిటి ప్రకారం క్వార్టర్స్ కేటాయంపు, 250 గజాల ఇంటి స్థలం వంటి డిమాండ్లను పరిష్కరించటం లేదని ఆరోపించారు. పనిస్థలాల వద్ద కార్మికులకు రక్షణ నిభందనల ప్రకారం పనిముట్లు అందజేయటం లేదని అన్నారు. శాశ్వత కార్మికులకు సమానంగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించటం లేదని విమర్శించారు.

క్యాంటీన్ సేవలను మెరుగు పరచాలి

భూపాలపల్లి, అక్టోబర్22, ప్రభాతవార్త

సింగరేణి కార్మికులకు క్యాంటీన్ సేవలను మెరుగు పరచాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటియు) భూపాలపల్లి బ్రాంచీ కార్యదర్శి కంపేటి రాజయ్య డిమాండ్ చేశారు. మంగళవారం భూపాలపల్లి ఏరియాలోని ఓసీపీ వద్ద అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా గనులు, డిపార్ట్‌మెంట్, ఓసీలలో పనిచేస్తున్న కార్మికులకు క్యాంటీన్‌లలో మెరుగైన అల్పాహారంతో పాటు టీ సదూపాయం కల్పించాలని కోరారు. ఇతర ప్రాంతాల నుండి వచ్చి విధులకు హాజరయ్యే కార్మికుల సౌకర్యం కోసం గనుల వద్ద రిప్రెష్‌మెంట్ హాల్‌లను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు దీకొండ ప్రసాద్, సిహెచ్ రాజేందర్, ఎం రామారావు, సిహెచ్ సమ్మయ్య, ఎండి జాహిద్, సిహెచ్ నరేష్, బి సంపత్, ఎండి సోహల్, శ్రీధర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణ కోసం సీసీటీవీ కెమెరాల ఏర్పాటు

-డి.ఎస్.పి సంపత్ రావు
-మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన సీసీటీవీలు ప్రారంభం
-సీసీటీవీల ఏర్పాటు కోసం ప్రజలు ముందుకు రావాలని పిలుపు

చిట్యాల, అక్టోబర్ 22, ప్రభాతవార్త

నేరాల నియంత్రణ కోసం సీసీటీవీలు ఎంతగానో ఉపయోగ పడతాయని భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు అన్నారు. చిట్యాల మండల కేంద్రంలో రూ. 2.50 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన 23 సీసీటీవీలను మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో డిఎస్పి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం సీఐ మల్లేష్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిధిగా డిఎస్పి హాజరై మాట్లాడారు. ఒక సీసీ కెమెరా వందమంది పోలీస్ సిబ్బందితో సమానమని తెలిపారు. సీసీ పుటేజీల ఆధారంగా నేరస్తులను నేరుగా గుర్తించే అవకాశం ఉన్నదని పేర్కొన్నారు. నేరుస్తులను, వివిధ రకాలైన అక్రమ వ్యాపారస్తులను, బ్లాక్ దందాలను సీసీ కెమెరాల ఆధారంగా గుర్తించి, నేరాలను అదుపు చేయగలిగే సామర్థ్యం కేవలం సీసీ కెమెరాల ద్వారానే సాధ్యమని స్పష్టం చేశారు. నేరాల నియంత్రణ కోసం ప్రజలు, వ్యాపారస్తులు స్వచ్ఛందంగా ముందుకు రావడం అభినందనీయమని అన్నారు.యువత ప్రధానంగా మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన హితవు పలికారు. అసాంఘీక కార్యకలాపాలకు దూరంగా ఉటూ సన్మార్గంలో పయనించారు. తెలిపారు. అపరిచిత వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. సమావేశంలో ఎస్సైలు శ్రావణ్ కుమార్, షా ఖాన్, ప్రొబిజినరీ ఎస్సైలుఏ శేఖర్, మహేష్, ఏఎస్ఐ సమ్మిరెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన వ్యాపారస్తులను డీఎస్పీ సంపత్ రావు, సీఐ మల్లేష్, ఎస్సై శ్రావణ్ కుమారులు శాలువాతో సన్మానించారు.

స్వంత వైద్యంతో ప్రాణాలు కోల్పోయిన అంజలి

భూపాలపల్లి, అక్టోబర్22, ప్రభాతవార్త

నర్సింగ్ వృత్తిలో పనిచేస్తున్న అంజలి తనకు వచ్చిన జ్వరంను తగ్గించుకోవటం కోసం స్వయంగా వైద్యంను చేసుకున్న కారణంతో మృత్యువాత పడింది. భూపాలపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని జవహర్‌నగర్ కాలనీలోని దుర్గం తిరుపతి కూతురు అంజలి నర్సింగ్ ట్రైనింగ్‌లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని వంద పడకల ఆసుపత్రిలో శిక్షణ పొందుతున్నది. కాగా రెండు రోజుల క్రితం అంజలికి జ్వరం రాగా పట్టణంలోని మెడికల్ షాపుకు వెళ్లి టాబెట్స్, గ్లూకోజ్ బాటిల్ వంటి మందులను కొనుగోలు చేసింది. ఇంట్లో స్వయంగా ట్రీటీమెంట్ చేసుకోగా సోమవారం సాయంత్రం నోటిమాట రాకపోవటంతో కుటుంబ సభ్యులు వంద పడకల ఆసుపత్రికి తరలించగా మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజిఎంకు తరలించగా చికిత్స పొందుతుండగా మరణించింది. కాగా అంజలి కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు భూపాలపల్లి సీఐ నరేష్‌కుమార్ తెలిపారు.

జయశంకర్ వార్త
జయశంకర్ భూపాలపల్లి,భూపాలపల్లి రూరల్,ముల్కలపల్లి,రేగొండ

ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడవద్దు

బెల్ట్ షాపులు సమయ పాలన పాటించాలి
గంజాయి, మత్తు పదార్థాలకు దూరంగా ఉంచాలి
రాత్రి వేళల్లో రోడ్లపై తిరగవద్దు. ఎస్ఐ టీవీఆర్ సూరి

మంగపేట అక్టోబర్22, ప్రభాతవార్త

గ్రామాల్లోని పిల్లలపై వారి తల్లి,దండ్రులు ఒకన్నేసి ఉంచాలని మత్తు పధార్థాలకు బానిసలవుతున్నారని, కమలాపురంలో దొంగతనాలు, డేంజర్ రైడింగ్, మత్తు పధార్థాలు సేవించి గొడవలు పెట్టుకోవడం, నేర చరిత్ర ఎక్కువగా ఉన్న వారు ఉన్నారని గ్రామంలో నేరాలు నియంత్రణకు వ్యాపారులంతా సహకరించాలని మంగపేట ఎస్ఐ టీవీఆర్ సూరి కోరారు. మంగళవారం కమలాపురంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో వర్తక సంఘం వారితో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కమలాపురంలో గతంలో బిల్ట్ ఫ్యాక్టరీ ఉండటంతో దేశంలోని ఇతర ప్రాంతాల్లో ఉన్న వారు బతుకు దెరువుకు వచ్చి ఇక్కడే ఉంటున్నారు. గ్రామంలో అవినీతి కార్యక్రమాలు ఎక్కువగా నమోదవుతున్నాయని, వాటిని అదుపు చేయడానికి గ్రామస్తులు, వ్యాపారులు సహకరించాలని ఎస్ఐ కోరారు. నిత్యం గ్రామంలో 18సంవత్సరాల లోపు పిల్లలకు మధ్యం విక్రయించ వద్దని, బెల్ట్ షాపుల వద్ద గొడవలు అయితే చర్యలు తీసుకుంటామని అదే విధంగా షాపుల వద్ద ప్రతీ ఒక్కరూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని నేరాల నియంత్రణకు ప్రతీ గ్రామంలో పోలీసులతో నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. కమలాపురంలో గంజాయి, గుట్కాలు, మధ్యం సేవిస్తూ వారి జీవితాలను పాడు చేసుకుంటున్నారని పిల్లల తల్లిదండ్రులు వారిని గమనిస్తూ ఉండాలని, అదే విధంగా గ్రామాల్లోకి కొత్త వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. మైనర్లకు బైక్‌లు ఇస్తే పిల్లలపై, వారి తండ్రిపై కేసు నమోదు చేయడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు. రాత్రి 9గంటల వరకు అన్ని షాపులు మూసి వేయాలని, బెల్ట్ షాపులు, హోటళ్ళు తెరిస్తే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. రాత్రి వేళల్లో పిల్లలు ఫోన్లు చూసుకుంటూ కనిపిస్తే ఇబ్బందులు పడతారని ఆయన హెచ్చరించారు. నేర చరిత్ర ఉన్న వారిని స్టేషన్‌కు పిలిపించి మాట్లాడతామన్నారు. ఈసమావేశంలో వర్తక సంఘం అధ్యక్షులు వేమా సురేష్, గౌరవ సలహాదారులు, వ్యాపారులు మాడిశెట్టి రాజమౌళి, వడ్లకొండ వీరయ్య, తలారి ధర్మారావు, గోస్కుల చంద్రమౌళి, మాడిశెట్టి క్రిష్ణమూర్తి, కోరుకొప్పుల శంకర్, నేరెళ్ళ సత్యం, అక్కపెళ్ళి నరేష్, ప్రసాద్, కాపర్తి శ్రీనివాస్, ఏటిఎం రాజు, రఘు, నర్రా రామస్వామి, రాజు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో పోస్టల్ ఉద్యోగికి గాయాలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం సబ్ పోస్టు ఆఫీసు పరిధిలోని పెద్ద కమలాపురం ఏబీపీఎంగా పనిచేస్తున్న బండ్ల చలపతి అనే పోస్టల్ ఉద్యోగి మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలు అయ్యాడు. పోస్టల్ ఉద్యోగి బండ్ల చలపతి ద్విచక్రవాహనంపై పెద్దనల్లబెల్లి గ్రామం వెళ్ళి లక్ష్మీనగరం వస్తుండగా ... ద్విచక్రవాహనం అదుపు తప్పి కింద పడ్డాడు. దీంతో అతని తలకు, చేతికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు క్షతగాత్రుడు చలపతిని దుమ్ముగూడెం పీహెచ్‌సీకు తరలించారు. అక్కడ ప్రాథమిక వైద్య చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం 108 భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

మన ఊరు మనబడి పనులు పూర్తిచేయాలి

కురవి,అక్టోబర్22,(ప్రభాతవార్త):

పెండింగ్‌లో ఉన్న మన ఊరు మనబడి పనులు వెంటనే పూర్తిచేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పట్ల మధు డిమాండ్ చేశారు. మంగళవారం కురవి హైస్కూల్లో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఊరు మన బడి పనులు పెండింగ్‌లో ఉండడం వలన విద్యార్థినిలకు టాయిలెట్స్ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. జిల్లా కలెక్టర్ రివ్యూలు జరిపినా ఫలితం లేకుండా పోయిందన్నారు. ఇప్పటికైనా స్పందించి ప్రభుత్వం వెంటనే మన ఊరు మన బడి పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కన్వీనర్ జ్యోతిబసు, వీరేందర్, అఖిల్, మహేష్, వినయ్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

మరిపెడ,అక్టోబర్22,(ప్రభాతవార్త):

నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న భారతీ విద్యామందిర్ పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వెలుగు శ్రావణ్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జిల్లా విద్యాశాఖ అధికారికి సంబందిత వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరిపెడ మండలం ఆనేపురం ఎక్స్‌రోడ్‌లో నిబంధనలకు విరుద్ధంగా భారతీ విద్యామందిర్ ప్రైవేట్ పాఠశాలను కొనసాగిస్తున్నారని కనీస వసతులు లేకుండా 850మంది విద్యార్థులతో పాఠశాల నిర్వహిస్తున్నారన్నారు. పాఠశాలలలో మరుగుదొడ్లు, మౌలిక సదుపాయాలు, సరైన తరగతి గదులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఫిట్‌నెస్ లేని బస్సులతో విద్యార్థులను తరలిస్తూ వారి జీవితాలతో చెలగాటం ఆడుతున్నారన్నారు. అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను మనోవేదనకు గురిచేస్తున్నారన్నారు. వెంటనే సదరు పాఠశాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు సాయి, మధు, నందు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

కురవి,అక్టోబర్22,(ప్రభాతవార్త):

ఇటీవల అశోక్ లేలాండ్ వాహనం బోల్తాపడి మండలంలోని సూదనపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు నీలం సుధాకర్ తండ్రి నీలం నర్సయ్య ప్రమాదవశాత్తు మరణించగా మంగళవారం మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. అదే గ్రామానికి చెందిన నాయనబోయిన పిచ్చమ్మకు షుగర్ వ్యాది కారణంగా కుడికాలు తొలగించడంతో ఆమెను పరామర్శించి ధైర్యం చెప్పారు. అదేవిధంగా బలపాల లింగ్యతండాకు చెందిన మాలోతు బిచ్చ కిడ్ని సమస్యతో బాధపడుతుండగా అతన్ని పరామర్శించి ఓదార్చారు. లింగ్యతండాలో ఇటీవల లింగనాయక్ తల్లి మరణించడంతో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి వారి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ పరామర్శలో మాజీ ఎమ్మెల్యే వెంట బజ్జూరి పిచ్చిరెడ్డి, రవినాయక్, రాంలాల్, రమణ, చెన్నారెడ్డి, సైదులు, చంద్రారెడ్డి, సంజీవ్‌నాయక్ తదితరులు ఉన్నారు.

దళిత, గిరిజనుల ఆశాజ్యోతి ఎస్.ఆర్ శంకరన్

-గిరిజన సామాజిక చైతన్య వేధిక అధ్యక్షులు కిషన్‌నాయక్

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,అక్టోబర్22,(ప్రభాతవార్త):

దళిత, గిరిజన, పిడిత ప్రజల ఆశాజ్యోతి ఎస్.ఆర్ శంకరన్ అని గిరిజన సామాజిక చైతన్య వేధిక వ్యవస్థాపక అధ్యక్షుడు గుగులోతు కిషన్‌నాయక్ అన్నారు. ఎస్.ఆర్ శంకరన్ జయంతి సందర్భంగా మంగళవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం ఎదుట వారి చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం కిషన్‌నాయక్ మాట్లాడుతూ తమిళనాడులో జన్మించిన ఎస్.ఆర్ శంకరన్ ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరులో సబ్‌కలెక్టర్‌గా ప్రయాణం మొదలుపెట్టి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వరకు అనేక విదులు నిర్వహించి తన వృత్తిలో నిబద్ధతతో పనిచేసి దళిత, గిరిజన, బహుజన పీడిత వర్గాల కోసం అనునిత్యం తపిస్తుండేవారన్నారు. దళిత, గిరిజనుల కోసం సాంఘిక సంక్షేమ గురుకులాలను స్థాపించడంలో క్రీయాశీలకంగా వ్యవహరించారన్నారు. నేడు అనేక మంది కిందవర్గాల ప్రజలు చదువుకొని అనేక రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు. నేటి అధికారులు శంకరన్ లాంటి అధికారులను ఆదర్శంగా తీసుకొని ప్రజల కోసం పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దుడ్డెల రామ్మూర్తి, సత్యనారాయణ, శ్రీధర్, భాగ్యమ్మ, రాంచందర్, మోహన్‌నాయక్, ఆనంద్, సురేష్, గణేష్, నాగరాజు, నరేష్, నరేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మిర్చిసాగులో సస్యరక్షణ చర్యలు పాటించాలి

-కెవికె మల్యాల శాస్తవేత్తలు మాలతి, కాంత్రికుమార్

బయ్యారం,అక్టోబర్22,(ప్రభాతవార్త):

రైతులు మిర్చిసాగులో సస్యరక్షణ చర్యలు పాటించాలని కెవికె మల్యాల శాస్తవేత్తలు మాలతి, కె.క్రాంతికుమార్‌లు సూచించారు. క్షేత్రపర్యటనలో భాగంగా మంగళవారం మండలంలోని సింగారం గ్రామంలో గంగావతి రాంబాబు మిర్చితోటను, భీముడు మొక్కజోన్న పంటలను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ మిర్చితోటలో వచ్చే నల్లి, కింద ముడత, పైముడత, మసిపేను నివారణకు ఏఏ ఫెస్టిసైడ్స్ వాడాలో రైతులకు అవగాహన కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాంజి, వ్యవసాయ విస్తరణ అధికారి నాగరాజు, రైతులు బానోత్ శ్రీను, గంగావత్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

బిసి రాజ్యాధికార సమితి జిల్లా అధ్యక్షునిగా వీరేందర్‌గౌడ్

మహబూబాబాద్,అక్టోబర్22,(ప్రభాతవార్త):

బిసి రాజ్యాధికార సమితి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షునిగా గండి వీరేందర్‌గౌడ్‌ను సమితి రాష్ట్ర అధ్యక్షులు దాసు సురేష్ మంగళవారం నియమించారు. అదేవిధంగా డోర్నకల్ నియోజకవర్గ ఇంచార్జ్ బాధ్యతలను కూడా అప్పగించారు. జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్‌గా పెద్దకాసు కుమారస్వామియాదవ్‌ను నియమించారు. ఈ మేరకు హైద్రాబాద్‌లో నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం బిసి రాజ్యాధికార సమితి రాష్ట్ర అధ్యక్షులు దాసు సురేష్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం నుండి ఉద్యమ కారునిగా తెలంగాణ జెఏసిలో పనిచేసిన ఉస్మానియా యూనివర్సిటి విద్యార్థి నాయకుడు వీరేందర్‌గౌడ్‌కు బిసిల అభ్యున్నతి, బిసిల రాజ్యాధికారానికై నిరంతరం కృషిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ముంజాల రాజేందర్‌గౌడ్, జెర్రిపోతుల వెంకన్నగౌడ్, సమ్మెట వెంకన్న, శేఖర్‌గౌడ్, బిసి నాయకులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం

24న వాహనాల వేలం

మహబూబాబాద్,అక్టోబర్22,(ప్రభాతవార్త):

సారాయి, బెల్లం సరఫరా చేస్తూ వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలను వరంగల్ డిప్యూటి కమిషనర్ జి.అంజన్‌రావు, మహబూబాబాద్ డిపిఈవో బి.కిరణ్ ఆదేశాల మేరకు ఈ నెల 24న బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ జి.చిరంజీవి తెలిపారు. వేలంపాటలో పాల్గొనే వారు వాహనధరలో 50శాతం డిడి తీయాలని తెలిపారు. ఇట్టి వేలంపాటలో ఉంచబడిన వాహనాలు మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్‌తోపాటు కురవి, సీరోలు, డోర్నకల్, గార్ల, బయ్యారం పోలీస్ స్టేషన్‌లో ఉన్న వాహనాల వివరాలు ఎక్సైజ్ స్టేషన్‌లో ఉన్నాని వేలంపాటలో పాల్గొనదల్చిన వారు ఒక రోజు ముందుగా వచ్చి వాహనాలను చూసుకోవాలన్నారు. వేలంపాటలో వాహనం పొందిన తర్వాత అట్టి వాహనం తీసుకొని యెడల అతని డిడి ఫర్‌ఫిట్ చేయడం జరుగుతుందన్నారు. వేళం పాటలో పాల్గొని వాహనం రాకుంటే వారి డిడి తిరిగి ఇవ్వబడుతుందని తెలిపారు.

ఘనంగా కొమురంభీం జయంతి వేడుకలు

గార్ల, అక్టోబర్22 (ప్రభాతవార్త):

ఆదివాసీల ఆరాధ్యదైవం కొమరంభీం జయంతి వేడుకలు ఆదివాసీల ఆధ్వర్యంలో మండలంలో ఘనంగా నిర్వహించారు. కొమురంభీం జయంతి సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయ సమీపంలో సంఘం ఆధ్వర్యంలో కొమురంభీం విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు ఆదివాసీల జీవనవిధానం ఎదర్కొంటున్న గడ్డుపరిస్థితుల నుండి విముక్తి కోసం, సమస్యల పరిష్కారంపట్ల, హక్కుల సాధన కోసం వీరోచితంగా పోరాడిన మహానుభావుడు కొమరంభీం అని అన్నారు. హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాడాలని సూచించారు. కొమురంభీం ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరం కృషి చేయాలని కోరారు. ఆనాడు ఆదివాసీల కోసం కొమురం భీం చేసిన పోరాట పటిమ, హక్కుల సాధనకోసం చేసిన పోరాటాలను కొనియాడారు. ఈకార్యక్రమంలో తెలంగాణ ఏటిఎఫ్ రాష్ట్రబాధ్యులు మోకాళ్ళ రామచంద్రు, జిల్లా అధ్యక్షులు జబ్బా వీరస్వామి, మహిళా కార్యదర్శి ఉండడం శోభారాణి, కోశాధికారి ఎట్టి రాముదొర, సరస్వతి, తిటిరవి, తదితరులున్నారు.

సమాజానికి చేసిన సేవలు మరువలేనివి

గార్ల, అక్టోబర్22 (ప్రభాతవార్త):

గార్లమండల కేంద్రానికి చెందిన కవి, రచయిత, ప్రభుత్వ ఉద్యోగి బూడిద అరుణ్‌గౌడ్ సమాజానికి చేసిన సేవలు మరువలేనివని సిపిఐ రాష్ట్రసమితి సభ్యులు, మాజీఎస్ఎంపిపి కట్టెబోయిన శ్రీనివాస్ అన్నారు. కవి, రచయిత, బూడిద అరుణ్‌గౌడ్(60) ఖమ్మం పట్టణంలో ఉంటు అనారోగ్యంతో మరణించడం పట్ల విచారం వ్యక్తం చేస్తు సొంతనివాసంలో ఆయన పార్థివదేహంపై పూలమాలలు వేసి శ్రద్దాంజలి ఘటించి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢసానుభూతి సంతాపాన్ని తెలిపారు. ఈకార్యక్రమంలో సిపిఐ సినియర్ నాయకులు పోతుల నర్సింహారావు, తదితరులున్నారు.

అరుణ్‌గౌడ్ మరణం పట్ల సిపిఎం సంతాపం: గార్లకు చెంది, ఉద్యోగరిత్య ఖమ్మంలో ఉంటున్న కవి, రచయిత, అభ్యుదయవాది, ప్రభుత్వ ఉద్యోగి బూడిద అరుణ్‌గౌడ్(60) అనారోగ్యంతో మరణించడం పట్ల సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ ఒక ప్రటనలో సంతాపం ప్రకటించారు. అభ్యుదయ భావాలు కలిగిన రచయిత, కవిని కోల్పోవడం మండలానికి తీరనిలోటని పెర్కొన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని ప్రకటించారు.

నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు

గార్ల, అక్టోబర్22 ప్రభాతవార్త:

ప్రభుత్వ నియమ నిబంధనలు పాటిస్తు ఎరువుల దుకాణాలు నిర్వహించుకోవాలని, నిబంధనలు అతిక్రమిస్తే కఠినచర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ అధికారిణి ఎం. విజయనిర్మల హెచ్చరించారు. మంగళవారం మండల వ్యవసాయ అధికారి కావటి రామారావుతో కలిసి స్థానిక ఎరువుల, మందుల దుకాణాలను తనిఖీ చేశారు. ఈసందర్భంగా స్టాక్ రిజిష్టర్లను, ఇన్వాయిస్‌లు, ఓపారములను,రిజిస్ట్రేషన్ పత్రాలను, లైసెన్స్ పత్రాలను, స్టాక్ వివరాలను క్షుణ్ణంగా తనిఖీచేసి పరిశీలించారు. రైతులకు ఎరువులు అమ్మితే బిల్లుపై రైతు సంతకం తప్పని సరిఅని, ప్రభుత్వ అనుమతి ఉన్న ఎరువులను మాత్రమే అమ్మాలని, అనుమతి లేని వాటిని, లైసెన్స్‌లో ఓపారం పొందుపరిచిలేని ఎరువులను అమ్మితే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. స్టాక్‌బోర్డు రైతుకు కనిపించే విధంగా షాపులో అమర్చాలని, గడువుదాటిన ఎరువులు, పురుగు మందులను రైతుకు అమ్మజూపితే లైసెన్స్‌లను రద్దు చేస్తామని, ఉపేక్షించేదిలేదని హెచ్చరించారు. రైతులకు ఆధార్‌కార్డు ద్వారా ఈపాస్ మెషిన్ నుంచి ఎరువులు అమ్మాలని, ఈపాస్‌మెషిన్‌లో ఉన్న స్టాక్, గోదాంస్టాక్, రిజిష్టర్‌లో ఉన్న వివరాలతో సరిపోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కావటి రామారావు ఆమే వెంట ఉన్నారు.

పిడుగుపాటుతో మహిళకు తీవ్ర గాయాలు

బందాల పాలాల నుండి అస్వస్థతకు గురైన

మహిళలను రోడ్డుకు చేర్చారు

కొడిసెల క్రాస్ నుండి వాహనంలో

ములుగు ఆస్పత్రికి తరలింపు

క్షతగాత్రురాలికి ప్రభుత్వం మెరుగైన

వైద్యం అందించాలి

తాడ్వాయి, అక్టోబర్ 22, ప్రభాతవార్త:

గత రెండు రోజులుగా గాలి దుమారం, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం మండలంలో అక్కడక్కడా కురిసింది. ఈ క్రమంలో మండల పరిధిలోని బంధాలకు చెందిన నాలి లక్ష్మీ (38) అనే మహిళా ప్రతి రోజు గ్రామానికి సమీపంలోని మొక్క జొన్న చేనువద్దకు వెళ్లేది. రోజు వెళ్లినట్లుగానే మంగళవారం కూడా వెళ్లింది. కౌశెట్టివాయి, బీరెల్లి, చైలేడు, లవ్వాల, బంధాల గ్రామాలోల ఉరుములు , మెరుపులతో కూడిన వర్షం కురిసింది. మొక్క జొన్న చేను వద్ద ఉన్న ఈ మహిళల ఉన్న సమీపంలో ఉన్నట్లుండి పిడుగుపడింది. ఈ సంఘటనలో నాలి లక్ష్మీ పిడుగుపాటుకు గురై స్పృహ కోల్పోయింది. సాయంత్రం అయ్యే సరికి లక్ష్మీ ఇంటికి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు ఆరా తీయసాగారు. ఆ చూకీ ఎక్కడ లభించకపోవడంతో మొక్క జొన్న చేను వద్దకు వెళ్లారు. గాయాలతో స్పృహ కోల్పోయి పడి ఉంది. ఆమెను ఇంటి వద్దకు తీసుకెళ్లారు. బంధాల నుండి ద్విచక్రవాహనంపై కొడిసెల క్రాస్ రోడ్డుకు తీసుకొచ్చారు. ప్రధాన రోడ్డు నుండి వాహనంలో ములుగు ఏరియా ఆస్పత్రికి తరలించారు. వైద్యులు అందించి ఆమె ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. మెరుగైన వైద్యం చేయించుకునేందుకు ఆర్థికంగా పేద కుటుంబమని తెలిపారు. బాధితురాలికి భర్త, కుమారులు ఉన్నారు. ప్రభుత్వం సహాయం చేస్తేనే మెరుగైన వైద్యం చేయించుకోగలరని తెలిపారు.

టీచర్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు

దంతాలపల్లి,అక్టోబర్ 22, ప్రభాతవార్త

మండల కేంద్రంలో బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్నారవు వెంకన్న ఆధ్వర్యంలో పెద్దముప్పారం గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయులను కలిసి ఎమ్మెల్సీ ఓటరు నమోదు గురించి వివరిస్తూ అన్‌లైన్లో నమోదు చేయించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గుండగాని భరత్ కుమార్,బిజేపి నాయకులు భీష్మాచారీ, సత్యనారాయణ, పద్మాకర్‌రెడ్డి,మదుకర్‌రెడ్డి,ధర్మారపు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఫీజు రియాంబర్స్‌మెంట్, ష్కాలర్‌షిప్‌ను తక్షణమే విడుదల చేయాలి

గార్ల, అక్టోబర్22 ప్రభాతవార్త:

విద్యార్థుల ఫీజు రియాంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్,లను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని పిడిఎస్‌యు మండల కార్యదర్శి మునగాల మహేష్ డిమాండ్ చేశారు. మంగళవారం పిడిఎస్‌యు అర్ధశతాబ్ది వారోత్సవాల పోష్టర్లను స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు విద్యకాషాయికరణ, ప్రవేటికరణలకు వ్యతిరేకంగా పోరాడుదామన్నారు. సమ సమాజ స్థాపన లక్ష్యం కోసం పిడిఎస్‌యు ఆవిర్భావించిందన్నారు. అసమానతలు, దోపిడిలేని సమసమాజం, నవసమాజం కోసం పిడిఎస్‌యు పోరాడుతుందన్నారు. ఈనెల24న హైదరాబాద్‌లో ఉస్మానియా యూనివర్సిటి ఠాగూర్ ఆడిటోరియంలో జరిగే పిడిఎస్‌యు అర్ధశతాబ్ది ఉత్సవాలకు భారిసంఖ్యలో పూర్వవిద్యార్థులు, యువత పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు నరేష్, వాసు, సతీష్, త్రిష, కావ్య, సంజన, తదితరులున్నారు.

అయెడిన్ సూక్ష్మ పోషకం అందరికీ అవసరమే

వైద్యురాలు దుర్గాభవాని

పినపాక, అక్టోబర్ 22, ప్రభాతవార్త

ప్రజలు అయోడిన్ ఉప్పును వాడాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు దుర్గాభవాని సూచించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ప్రపంచ అయోడిన్ లోప రుగ్మతల నివారణా దినోత్సవాన్ని పురస్కరించుకుని బాలింతలకు, ఆశాలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అయెడిన్ ఉప్పు వాడకం వల్ల కలిగే లాభాలను, వాడకపోవడం వల్ల కలిగే నష్టాలను వివరించారు. అయెడిన్ ఉప్పు వల్ల పిల్లల్లో సరైన పెరుగుదల, సంగ్రహణ శక్తి, జ్ఞాపక శక్తి పెరుగుతుందన్నారు. అయెడిన్ లోప రుగ్మతల బారిన పడ్డవారు రక్త పరీక్షలు చేయించుకుని వైద్యుల సూచనల మేరకు మందులు వాడాలన్నారు. ప్రతి ఒక్కరి ఆరోగ్యానికి సమతుల్య ఆహారం అవసరమని, అయెడిన్ అనే సూక్ష్మ పోషకం అవశ్యకమైందని తెలిపారు. ఆహారంలో అయెడిన్ లోపం వల్ల గర్భణిల్లో గర్భస్రావాలు, మాతృశిశు జననాలు, అంగవైకల్యంతో శిశువులు పుట్టడం జరుగుతుందని తెలిపారు. అన్ని కూరగాయాలు, ఆకుకూరల్లో అయోడిన్ సూక్ష్మ పోషకం లభిస్తుందన్నారు. అయెడిన్ ఉప్పు ప్యాకెట్‌పై నవ్వుతున్న సూర్యుడు గుర్తు ఉంటుందని, తయారైన తర్వాత ఆరు నెలల్లో వాడాలని మూత ఉన్న డబ్బాలో మాత్రమే నిల్వ ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

తొర్రూరు వార్త

స్కూటీని బొలేరో వాహనం ఢీ

కేసు నమోదు : ఎస్సై చిర్ర రమేష్‌బాబు

నెల్లికుదురు,అక్టోబర్ 22, ప్రభాతవార్త

మండలంలోని ఆలేరు శివారులో ఇద్దరు వ్యక్తులు ప్రయాణిస్తున్న స్కూటీని,బొలేరో వాహనం ఢీ కొట్టగా బొలేరో వాహనం డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై చిర్ర రమేష్‌బాబు తెలిపారు. మంగళవారం ఎస్సై విలేకరులతో తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... మండలంలోని ఆలేరు స్టేజీకి సమీపంలోని రైతు వేధిక పరసరాల్లో శ్రీ ఇంప్రాటెక్‌కు చెందిన గ్రీన్‌ఫీల్టు హైవేలో పనిచేస్తున్న బొలేరో వాహనం టిఎస్26టిఎ5925 ఆలేరు గ్రామం నుండి ఆలేరు స్టేజి వైపు అతివేగంతో వెళ్తూ,ఆలేరు స్టేజీ నుండి అలేరు గ్రామం వైపు స్కూటీపై వస్తున్న ఆలేరు గ్రామానికి చెందిన కోరే హరీష్ తండ్రి బీరయ్య ఇద్దరు ప్రయాణిస్తుండగా బొలేరో వాహనం వచ్చి డీకొట్టడంతో ఇద్దరికి తీవ్ర గాయాలైయ్యాయి. బీరయ్య పెద్ద కుమారుడు నవీన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు బొలెరో వాహనం డ్రైవర్ జమదగ్నిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ఎక్సలెన్సీఅవార్డుకు కోమటిపల్లి ఉపాధ్యాయుడు

ఇనుగుర్తి,అక్టోబర్ 22, ప్రభాతవార్త

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శారధ ఎడ్యుకేషన్ సొసైటీ,స్కైలైఫ్ పౌండేషన్ హైద్రబాద్ వారు ప్రతి సంవత్సరం రాష్ట్రంలో ప్రధానం చెసె టీచర్ ఎక్సలెన్సీ అవార్డు 2024కు మండలంలోని కోమటిపల్లి ఉన్నత పాఠశాలలో గణితశాస్త్ర ఉపాధ్యాయులు ఇల్లందుల నరేందర్ ఎంపికైయ్యారు. మంగళవారం హైద్రబాద్‌లోని బిర్లా ఆడిటోరియంలో నిర్వహించిన అవార్డు ప్రధాన కార్యక్రమంలో పద్మశ్రీ అవార్డు గ్రహిత కేతావత్ సోములాల్,సైలాషన పౌండేషన్ చైర్మెన్ వసుపులేటి నరేంద్రస్వామి చేతుల మీదుగా అవార్డుతోపాటు శాలువాతో సన్మానం ప్రశంశా పత్రాన్ని అందచేశారు. ఉపాధ్యాయునికి అవార్డు పట్ల పాఠశాల ఉపాధ్యాయులతోపాటు ఏఏపిసి చైర్మెన్ కొట్టం చామంతి యాకమూర్తి, మాజీ సర్పంచ్‌లు నీలం యాకయ్య,రావుల మల్లేషం, విద్యాకమిటీ చైర్మెన్ పల్లి వెంకన్న, యాకయ్య,రావుల రమేష్,గ్రామస్తులె తదితరులు అభినందించారు.

ప్రత్యామ్నాయ పంటలు సాగుచేయాలి

దంతాలపల్లి,అక్టోబర్ 22, ప్రభాతవార్త

వాతావరణ పరిస్థితులఅకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటలను రైతులు సాగుచేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ఎన్ఎఫ్ఎం కన్సలెంట్ రవి,మండల వ్యవసాయ అధికారిని వాహిని అన్నారు.మంగళవారం మండలంలోని పలు గ్రామాల రైతులకు పొద్దు తిరుగుడు విత్తనాలను పంపిణీ చేసిన అనంతరం గ్రామంలో వేరుశనగ పంట వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో దంతాలపల్లి, బొడ్లాడ, కుమ్మరికుంట్ల,దాట్ల గ్రామాలకు చెందిన రైతులు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల హక్కుల సాధనే టియుడబ్ల్యుజె లక్ష్యం

జర్నలిస్టుల హక్కుల సాధనే టియుడబ్ల్యుజె లక్ష్యం

కేసముద్రం, అక్టోబర్ 22, ప్రభాతవార్త

జర్నలిస్టుల హక్కుల సాధన కొరకు టియుడబ్ల్యుజె(ఐజెయు) ముందు నిలిచి పోరాడుతున్నదని, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను ఇప్పించేందుకు ప్రముఖ పాత్ర పోషిస్తున్నదని సంఘం స్టేట్ వెల్ఫేర్, హౌజ్ సైట్స్ రాష్ట్ర కమిటి సభ్యుడు బండి సంపత్‌కుమార్ అన్నారు. ఇళ్ల స్థలాల కోసం ప్రభుత్వానికి ధరఖాస్తు చేసుకునేందుకు చేపట్టాలి ్నన ప్రక్రియను మంగళవారం ఆయన కేసముద్రం మండలంలో లాంఛనంగా ప్రారంబి ంచారు. గ్రామీణ ప్రాంత విలేకరులకు ఆక్రిడేషన్లు, ఉచిత బస్సు ప్రయాణం వంటి సౌకార్యాలు టియుడబ్లు యజె పోరాటం వల్లనే సాధించుకోవడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జర ్నలిస్టుల సంక్షేమం పట్ల సానుకూలంగా ఉందని ఈమేరకు త్వరలో సంఘం ఆధ్వర్యంలో సిఎం రేవంత్‌రెడ్డితో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందుకొరకు ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, సంఘం రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యాచరణ చేపట్టడం జరిగిందన్నారు. ఈలోగా మండల సా ్థయి నుండి జర్నలిస్టులు హౌజ్ సైట్ ్స కొరకు ధరఖాస్తులు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు వేల్పుల రాజేశ్వర్‌రావు, గంట మహేందర్‌రెడ్డి, దూదికట్ల రామాచారి, బండారు మధు, పిన్ని రాము, చలమల్ల బాలకృష్ణ పాల్గొన్నారు.

విద్యుత్‌మోటార్లకు కెపాసిటర్ల వినియోగమే మేలు

కేసముద్రం, అక్టోబర్ 22, ప్రభాతవార్త

వ ్యవసాయ పంపుసెట్లకు కెపాసిటర్లు వినియోగిస్తే విద్యుత్ వాడకం తక్కువవుతుందని విద్యుత్ శాఖ మహబూబాబాద్ డిఇఇ విజయ్ సూచించారు. మండలంలోని అర్పనపల్లి గ్రామంలో మంగళవారం పొలం బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఇఇ రైతులకు పలు సూచనలు చేసారు. విద్యుత్ మోటార్లకు ఆటోస్టార్టర్లు వెంటనే తొలిగించాలన్నారు. ఈ సందర్భంగా ఆయన పలు వ్యవసాయ బావుల వద్ద విద్యుత్ మోటార్లను పరిశీలించారు. కెపాసిటర్ల వినియోగంచడం వల్ల విద్యుత్ ఆదా అయ్యే తీరును ప్రత్యక్షంగా రైతులకు చూపించారు. రైతులు విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని కోరారు. విద్యుత్ సమస్యలు ఏమైనా ఉంటే తమను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎడిఇ అయిలయ్య, ఎఇ రాజు, సిబ్బంది రవి, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

డిమాండ్ల పరిష్కారం కొరకు ఉపాధ్యాయుల నిరసన

కేసముద్రం, అక్టోబర్ 22, ప్రభాతవార్త

తమ డిమాండ్ల పరిష్కారం కోరుతూ టిపియుఎస్ ఆధ ్వర్యంలో మంగళవారం స్థానిక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా టిపియుఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు వోమ సంతోష్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల పిఆర్సీ పెండింగ్ బిల్లులను, డిఎ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసారు. వీటి తక్షణ పరిష్కారం కొరకు తమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్మాగ్రహదీక్షలో భాగంగా మెదటి దశలో పాఠశాలల స్థాయిలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం బి రాజు, ఉపాధ్యాయులు శ్రీనివాస్, కుమారస్వామి, సత్యనారాయణ, సదయ్య, నాగయ్య, రాజేందర్, రమేష్ పాల్గొన్నారు.

ఆదివాసీ పోరుబిడ్డ కొమురం భీమ్

-మాజీ చీఫ్ విప్ బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్

ప్రభాతవార్త-బాలసముద్రం:

ఆదివాసీ పోరుబిడ్డ కొమురం భీమ్ అని మాజీ చీఫ్ విప్ బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు.మంగళవారం బాలసముద్రంలోని బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో ఘనంగా కొమురం భీమ్ జయంతిని నిర్వహించారు.జల్ జంగల్ జమీన్ నినాదంతో ఆదివాసీల హక్కుల కోసం పోరాడిన యోధుడు అని తెలిపారు.ఆదివాసులకు జరుగుతున్న అన్యాయంపై పోరాడిన పోరుబిడ్డ అని కొనియాడారు.బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆదివాసీ బిడ్డ కొమురం భీమ్‌కు సముచిత గౌరవం ఇవ్వడం జరిగిందని అన్నారు.మాజీ ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ నాయకత్వం కొమురం భీమ్ పేరిట జిల్లా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.కొమురం భీమ్ జయంతులు, వర్ధంతులు అధికారికంగా నిర్వహించడం జరిగిందని అన్నారు.నాయిని నర్సింహారెడ్డి వర్ధంతి...

నాయిని నర్సంహారెడ్డి కార్మిక పక్షపతి.తెలంగాణ ఉద్యమంలో వారు ఎంతో కీలక భూమిక పోషించారు.టిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక సభ్యులుగా వారు పార్టీకి ఎంతో సేవ చేశారన్నారు.కార్మిక శాఖ మంత్రిగా హోంశాఖ మంత్రిగా వారు తెలంగాణకు ఎనలేని సేవలు చేశారన్నారు.కార్మికుల కోసం అనేక చట్టాలను అమలు చేయడంలో వారు కీలకంగా వ్యవహరించారన్నారు.ఈ కార్యక్రమంలో కుడా మాజీ చైర్మన్లు సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్, మర్రి యాదవరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ వర్ధిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్లు జనార్థన్ గౌడ్, పులి రజినీకాంత్, నాయకులు నయీముద్దీన్, సుంచు కృష్ణ, జానకి రాయులు,యాకుబ్, కోటేశ్వర్ రావు,విజయ్ ,రఘు, రామ్మూర్తి, శ్రీధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబైన కాళోజీ కళాక్షేత్రానికి ముసుగెప్పుడు తొలగునో

-నెలలు గడుస్తున్న నిరుత్సాంతో వెనుతిరిగే కళాకారులెందరో

-ప్రజా ప్రతినిధులకు పట్టింపే లేదా

ప్రభాతవార్త-సుబేదారి:

హనుమకొండ బాలసముద్రంలోని హైగ్రీవచారి గ్రౌండ్ ప్రక్కన కాళోజీ కళాక్షేత్రాన్ని గత ప్రభుత్వం 50కోట్లతో నాలుగు అంతస్తులో ఈ కాళోజీ కళాక్షేత్రాన్ని నిర్మించడానికి బడ్జెట్‌ను కేటాయించింది.ఈ కాళోజీ కళాక్షేత్రాన్ని నిర్మాణం పూర్తయి రంగురంగుల రంగులతో ముస్తాబు చేశారు.తీరా చూస్తే నెలలు గడుస్తున్న అదిగో ప్రారంభోత్సవం ఇదిగో ప్రారంభోత్సవం అంటూ కాలం వెళ్లబోస్తున్నారు.కోటి ఆశలతో ఓరుగల్లు ప్రజలు నిరీక్షిస్తున్నారు.వీరి నిరీక్షణకు నిరీక్షణను ఎప్పుడు తెర లేపుతారోనని ఎదురుచూస్తున్నారు.ఇకనైనా ప్రజాప్రతినిధులు ఉమ్మడి వరంగల్ జిల్లా మంత్రులు ఎమ్మెల్యేలు సంబంధిత అధికారులు ఈ యొక్క కళాక్షేత్రాన్ని త్వరితగతిన ప్రారంభించి ఉపయె ాగంలోకి తీసుకువస్తారని కళాకారులు కళాభిమానులు ఓరుగల్లు ప్రజలు ఎదురుచూస్తున్నారు.

నేడు బిసి రాజ్యాధికార సమితి సమావేశం

గూడూరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త

ఈనెల 23న గూడూరులో బిసి రాజ్యాధికారి సమితి సమావేశం నిర్వహిస్తున్నట్లు సమితి రాష్ట్ర, జిల్లా భాధ్యులు కట్ల విష్ణు, పెదకాసు కుమారస్వామిలు తెలిపారు. తరతరాలుగా బిసిలకు అన్ని రంగాల్లో జరుగుతున్న నష్టాల, భవిశ్యత్తులో బిసిల హక్కుల సాధన కొరకు చేయాల్సిన పోరాటాల గురించి ఈ సమావేశంలో సమగ్రంగా చర్చించడం జరుగుతుందన్నారు. అనంతరం సంఘం కమిటీలు వేయడం జరుగుతుందన్నారు. గూడూరులోని శివాలయం వద్ద ఉన్న గౌడ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించనున్న ఈ సమావేశానికి మండలంలోని సబ్బండ బిసి కులాలకు సంబంధించిన వివిధ కుల సంఘాల నాయకులు, కుల పెద్దలు, యువకులు, మేధావులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, మహిళలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేసారు.

పేదల పెన్నిధి శంకరన్ జయంతి

గూడూరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త

ఒక ఐఎఎస్ అధికారిగా ఎస్సీ, ఎస్టీ వర్గాల సంక్షేమం కొరకు తన జీవితాన్ని అంకితం చేసిన ఎస్ఆర్ శంకరన్ 90వ జయంతిని ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం మండలశాఖ ఆధ్వర్యంలో మండలంలోని మచ్చర్ల ప్రాథమిక పాఠశాలలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శంకరన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పీపుల్స్ ఐఎఎస్ అధికారిగా పేరు తెచ్చుకున్న శంకరన్ తన పదవీ కాలంలో పేద వర్గాలకు అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు పార్నంది రామయ్య, జిల్లా, మండల కార్యదర్శులు మోకాళ్ల వెంకన్న, చుంచ బాలయ్య, మేడ వసంత, పిఆర్టీయు మండల కార్యదర్శి మండల వెంకటేశ్వర్లు, జగ్గయ్య, రఘు, శిరీష పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల తనిఖీ

గూడూరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త

గూడూరుతో పాటు మండలంలోని వివిధ ఎరువుల దుకాణాలను మహబూబాబాద్ ఎడిఎ అజ్మీర శ్రీనివాస్ మంగళవారం తనిఖీ చేసారు. ఈ సందర్భంగా రిజిష్టర్లను, ఎరువుల స్టాక్ వివరాలను పరిశీలించారు. ఎరువుల విక్రయాలను ఈపాస్ విధానం ద్వారా చేస్తున్నారా లేదా అన్నది తనిఖీ చేసారు. రిజిష్టర్ల నిర్వహణ సక్రమంగా రోజువారీగా ఉండాలని ఆదేశించారు. ఆయన వెంట స్థానిక ఎఒ అబ్దుల్ మాలిక్ పాల్గొన్నారు.

విద్యార్థులు వృత్తి విద్యలో నైపుణ్యాన్ని సాధించాలి...

-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

విద్యార్థులు ఏకాగ్రతతో వృత్తి విద్యలో నైపుణ్యాన్ని సాధించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఐటీఐ కళాశాలను ఆకస్మిక తనిఖీ చేసి విద్యార్థులతో ముకాముఖీ అయ్యారు. ఈ సందర్భంగా ఆధునిక శిక్షణా వర్క్‌షాపు నిర్మాణ పనులను పరిశీలించి డిసెంబర్ మాసం చివరి నాటికి వేగవంతం చేయలాని ఆదేశించారు. వర్క్‌షాపులో ఏర్పాటు చేయనున్న పరికరాలను పరిశీలించారు. పనులకు ప్రత్యామ్నయంగా పరికరాలు ఏర్పాటును పరిశీలించి ప్రిన్సిపాల్‌కు సూచించారు. ఎంఎస్ ఆఫీస్, ఫిట్టర్ ట్రేడ్‌లో శిక్షణ పొందుతున్న విద్యార్థులతో మాట్లాడారు. శిక్షణా కేంద్రంలోని సౌకర్యాలు, శిక్షణా విధానాలు, విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి ఎలా దోహద పడుతు న్నాయని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు శిక్షణలో పూర్తిస్థాయిలో మెలుకువలు సాధించాలని సూచించారు. విద్యార్థుల ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకొని, తమ భవిష్యత్తును మెరుగుపరుచుకోవాలని పేర్కొన్నారు. శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులకు ప్రభుత్వ, ప్రయివేటు సంస్థల్లో ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. విద్యార్థులకు శిక్షణా కేంద్రంలో అందుతున్న సదుపాయాలను, నైపుణ్యాలను అడిగి తెలుసుకొని, విద్యార్థుల స్పందన పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఉపాధి అవకాశాలు ఉన్న కోర్సులను ప్రవేశ పెట్టిందని, ఆధునిక శిక్షణా కేంద్రంలో 6 బ్రేడులల్లో అడ్మిషన్లు జరుగుతున్నాయని, ఇట్టి కోర్సుల్లో ప్రవేశాలపై మీ బంధు, మిత్రులకు తెలయజేయాలని సూచించారు. శిక్షణా కార్యక్రమాలు, సాంకేతికతను మెరుగుపరచడంలో విద్యార్థులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఐటీఐ వెనుకభాగంలో నిర్మిస్తున్న వసతి భవ నాన్ని పరిశీలించి అందుబాటులోకి తేవడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఐటీఐ ప్రిన్సిపాల్ జాంలా నాయక్, ఆర్డిఓ మంగి లాల్, తహసీల్దార్ శ్రీనివాస రావు, శిక్షణా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

పోలీస్ అమరవీరుల త్యాగాలు మరవలేనివి

-పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో కొవోత్తుల ర్యాలీ

-జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్

మహబూబాబాద్,అక్టోబర్22,ప్రభాతవార్త:

పోలీస్ అమరవీరుల త్యాగాలు మరవలేనివని మహబూబాబాద్ జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ అన్నారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా మంగళవారం స్థానిక టౌన్ పోలీస్ స్టేషన్ నుండి నెహ్రూ సెంటర్, మోడల్ మార్కెట్ మీదుగా అంబేద్కర్ వరకు కొవోత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ పోలీసుల సేవ ప్రతి ఒక్కరికి ఎదో ఒక సందర్భంలో అవసరం వస్తాయని అన్నారు. పోలీసులు కొన్ని సందర్భాల్లో కష్టమైనా ప్రజారక్షణ కోసం పనిచేయాల్సి వస్తుందన్నారు. ఇందులో త్యాగాలు కూడా ఉంటాయన్నారు. 24గంటలు ప్రజాసేవ కోసం ముందుండి రక్షణ కల్పించేది ఒక్క పోలీస్‌శాఖ మాత్రమే అన్నారు. వ్యక్తిగతంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా అది బయటకు కనబడకుండా ఎంతోమంది ఇప్పటికీ విదులు నిర్వహిస్తున్నారని వీరి త్యాగాలు ఎప్పటికి మరిచిపోకూడదని అన్నారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా ఓపెన్ హౌజ్, క్రీడాపోటీలు, వ్యాసరచన, హెల్త్‌క్యాంపు, రక్తదాన శిబిరం తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి తిరుపతిరావు, టౌన్ సిఐ దేవేందర్, సిఐలు, ఆర్.ఐలు, ఎస్సైలు, ఆర్.ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

పత్తిని అధిక సాంద్ర పద్ధతిలో సాగు చేస్తే అధిక దిగుబడులు వస్తాయి

-జిల్లా వ్యవసాయ శాఖ శాస్త్రవేత్త డాక్టర్ సౌమ్య

సంగెం, అక్టోబర్ 22, ప్రభాతవార్త

రైతులు తమ పంట పొలాల్లో పత్తిని అధిన సాంద్ర పద్ధతిలో సాగు చేస్తే అధిక దిగుబడులు వస్తాయని కృషి విజ్ఞాన కేంద్ర మామునూర్ వరంగల్ జిల్లా వ్యవసాయ శాఖ శాస్త్రవేత్త డాక్టర్ సౌమ్య తెలిపారు.పివి నరిసింహారావు తెలంగాణ పశువైద్య విద్యాలయ పరిధిలో గల కృషి విజ్ఞాన కేంద్రం మామునూర్ వారి సారథ్యంలో అమలవుతున్న అధిక సాంద్ర పద్ధతి పత్తి సాగుపై మంగళవారం రోజున గీసుగొండ, సంగెం, పర్వతగిరి శివార్లోని ఆయా వ్యవసాయ రైతుల పంట పొలాల్లో క్షేతస్థాయి పదర్శనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాగపూర్‌కి చెందిన పత్తి పరిశోధన కేంద్ర శాస్త్రవేత్తలు డాక్టర్ శార్వాణ్, డాక్టర్ ఓంరాజ్ పాల్గొని కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా అధిక సాంద్ర పద్ధతిలో సాగు చేస్తున్న పత్తి పంటలను వారు పరిశీలించారు.ఈ సందర్భంగా పత్తి పంట సాగుపై తీసుకోవాల్సిన మేలుకువలు పంటలో అధిక దిగుబడులు సాధించాలంటే పాటించాల్సిన పద్ధతులపై పలు అంశాలపై రైతులతో ఇష్టగోష్టి నిర్వహించారు.అనంతరం రైతులకు ఉద్దేశించి వరంగల్ జిల్లా వ్యవసాయ శాఖ శాస్త్రవేత్త డాక్టర్ సౌమ్య మాట్లాడుతూ ఈ సంవత్సరం కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా 288 ఎకరాల్లో పత్తిని అధిక సాంద్ర పద్ధతిలో పంటలు సాగు చేస్తున్నామని తెలిపారు.రైతులు పత్తి పంటలో అధిక దిగుబడి సాధించలంటే సాంద్ర పద్ధతిలో అనగా 90,45 సెంటిమీటర్ల వెడల్పుతో పత్తి విత్తనాలు విత్తుకున్నట్లయితే మంచి దిగుబడులు వస్తాయని వ్యవసాయ దుక్కులను వేసవికాలంలో మే నెలలో సబ్‌సాయిలర్‌తో లోతుగా దుక్కుని దమ్ము చేసుకోవాలని అధిక సాంద్ర పద్ధతిలో పత్తి సాగుకు అనువైన విత్తన రకాలు ఎంచుకోని సాగుచేసుకున్నట్లయితే మంచి దిగుబడులు వస్తాయని అధిక సాంద్ర పద్ధతి ద్వారా ఎకరాకి 15క్వింటాళ్ల దిగుబడి వస్తాయని తెలిపారు.అధిక వర్షాలతో పంట నష్టపోయే ప్రమాదం ఉంది కనుక ఈ పరిస్థితిలో రెండు శాతం యూరియా,డిఏపి 1,2శాతం పోటాషియం నైట్రెట్ ద్రావానాన్ని రెండు దఫాల పిచికారి చేసినట్లయితే మంచి ఫలితం ఉంటుందని పూత పిందె రాలకుండా బెట్టా నీటిముప్పు లేకుండా మానుకోవాలని పండుటాకు సమస్య ఉంటే లీటర్ నీటిలో 10గ్రాముల మెగ్నిషియం సల్ఫేట్‌తో పాటు యూరియా లేదా 10,20గ్రాముల డిఏపి లేదా పోటాషియం నైట్రెట్ కలిపి వారంరోజుల వ్యవధిలో రెండు దఫాలుగా పిచికారి చేసినట్లయితే మంచి ఫలితాలు ఉంటాయని తెలిపారు.పత్తి చేనులో ఎకరాకు 20 లింగర్షిక బుట్టలు పెట్టినట్లయితే గులాబీ రంగు పురుగు కాయతొలుచు పురుగు ఉధృతి తగ్గుతుందని ఆమె అన్నారు.అధిక సాంద్రత పత్తి సాగు వల్ల పంటకాలను త్వరితగతిన పూర్తి అవుతుందని యాసంగిలో ఇతర పంట కూడా వేసుకోవచ్చని ఈ పంట ద్వారా గులాబీ రంగు పురుగు ఉధృతి నుంచి పత్తి పంటను కాపాడుకోవచ్చని ఆమె తెలిపారు.అనంతరం ప్రస్తుతం పత్తి కాయ దశలో ఉన్న క్రమంలో రైతులు తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలపై ఆమె రైతులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్ర సస్యరక్షణ శాస్త్రవేత్త డాక్టర్ రాజు, ఖిలా వరంగల్ వ్యవసాయ అధికారి రవీందర్ రెడ్డి, గీసుగొండ వ్యవసాయ అధికారి హరిప్రసాద్, వ్యవసాయ విస్తరణ అధికారి స్మిత, నూజీవీడు సమస్త జిల్లా ఏరియా మేనేజర్ మురళీ, రాశీ సీడ్స్ కంపెనీ ఆర్‌బిఎం ప్రదీప్, వేద విత్తన సంస్థ ఏఎం నార్సింగ్, ఏషియన్ అగ్రిటెక్ విత్తన సంస్థ ఆర్ఎం చెన్నకేశవ,కెవికెఎం ప్రొఫెనల్ హర్షరెడ్డి, సాయి, శుశ్రుత్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పనులు వేగవంతం చేయాలి

-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

మరిపెడ,అక్టోబర్22,ప్రభాతవార్త:

మున్సిపాలిటి పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను కాంట్రాక్టర్‌లు త్వరితగతిన పూర్తిచేయాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మరిపెడ మున్సిపాలిటిలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ మౌలిక వసతుల కల్పన ద్వారా అభివృద్ధి పనులు నిర్వహించుటకు అవసరం ఉన్నచోట ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ విభాగం సిబ్బందిని ఆదేశించారు. మున్సిపల్ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అంతర్గత రోడ్లు, డ్రైనేజి, శానిటేషన్ నిర్వహించాలని సూచించారు. పన్నుల వసూలు లక్ష్యం వందశాతం పూర్తిచేయాలని తద్వారా పట్టణాల అభివృద్ధి వేగవంతం అవుతుందని అన్నారు. పచ్చదనం, పరిశుభ్రత, ఆరోగ్యం, తడి,పొడిచెత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అధికారులు విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్లు వెంకటస్వామి, నరేష్‌రెడ్డి, డిఈలు ఉన్నారు.

డంపింగ్ యార్డును తలపిస్తున్న పబ్లిక్ గార్డెన్ పరిసర ప్రాంతాలు

ప్రభాతవార్త- సుబేదారి:

హనుమకొండ అంబేద్కర్ జంక్షన్‌లోని పబ్లిక్ గార్డెన్ పరిసర ప్రాంతాలలో సీతాఫల్ మార్కెట్‌లో ఏర్పడి సీతాఫలం పండ్ల యొక్క ఆకుల కుప్పలు తెప్పలుగా పబ్లిక్ గార్డెన్ పరిసర ప్రాంతాలలో ఏర్పడి గత రెండు మూడు రోజులుగా కురిసిన వర్షాలకు తడి దుర్వాసన వెలువడటంతో పబ్లిక్ గార్డెన్‌లో వాకర్ సేద తీర్చడానికి వచ్చే సీనియర్ సిటిజన్స్ అటువైపుగా వెళ్లే వాహనదారులు దుర్వాసనా ఇబ్బందులు పడుతున్నట్లు చెప్తున్నారు. దీనిపై అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని చుట్టు పక్కల ప్రజలు కోరుతున్నారు.